VISALAANDHRA Phone 5301 ఉదయం ** Regd No. H. 201

విశాలాంధ్ర

702862

సంపుటి 18 సంచిక 208] విజయవాడ 29—10—1968 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు 58-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	....	రు. 14-50
నెలకు	రు. 3-75	....	రు. 5-00

సోయుజ్-2 భువికి రాక

మాస్కో, అక్టోబరు 28

చోదకులులేని సోవియట్ అంతరిక్షనౌక సోయుజ్-2 నేడు భూమికి తిరిగి వచ్చిందనీ కలనట్ బైకనోర్ నడుపుతున్న సోయుజ్-3 యింకా కక్ష్యలో పరిభ్రమిస్తోందనీ టాస్ వార్తా సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

రాష్ట్రవ్యాపితంగా ఆర్. టి. సి. ఉద్యోగుల నిరాహార దీక్షలు

జీవనవ్యయసూచీనిబట్టి డి. ఎ. హెచ్చింపు, కనీసవేతనంవగైరా కోర్కెలసాధనకు

మెకానికల్ సిబ్బందికి, రవాణా కార్మిక చట్ట ప్రకారం సౌకర్యాలు యివ్వాలని డిమాండ్

విజయవాడ, అక్టోబరు 28

జీతాల స్కేళ్లు పునర్వ్యవస్థీకరణ జీవన వ్యయసూచీకి అనుగుణంగా కరువుభత్యం చెల్లింపు, మెకానికల్ సిబ్బందికి కూడా రవాణా కార్మిక చట్ట ప్రకారం సదుపాయాలు కలిగించటంలో కార్పొరేషన్ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ రోజు ఉదయంనుంచి రాష్ట్రమంతటా ఆర్.టి.సి. ఉద్యోగుల నాయకులు, యూనియన్ కార్యకర్తలు నిరాహార దీక్షలు ప్రారంభించారు. 30 వ తేదీ వరకు దీక్షలు కొనసాగుతాయి.

విజయవాడలో శ్రీ వి. రామారావు నాయకత్వాన శ్రీయుతులు యం.యం.ఆర్. మూర్తి (కన్వీనరు విజయవాడడిపో.) వి. ముత్యాలరావు పైలట్షాపు కమిటీ మెంబరు, యన్. కోటేశ్వరరావు రీజియన్ వర్కుషాపు. యం. సంగమేశ్వరరావు విజయవాడ డిపో వీరితోపాటు సంఘీభావంగా విజయవాడ డిపో సిబ్బంది శ్రీయుతులు పై. సాంబమూర్తి, పి. యన్. శంకరరావు, మహమ్మద్ ఖానింలు 24 గంటల నిరశనవ్రతం జరుపుతున్నారు.

ఖమ్మం

ఖమ్మం డిపోలో డిపో కమిటీ మెంబరు శ్రీ పి. డానికిరామయ్య అధ్వర్యాన శ్రీయుతులు కె. దాస్కర్, షేక్ జమాల్‌లు నిరశనవ్రతం ఈరోజు ఉదయం ప్రారంభించారు.

కొత్తగూడెం డిపోవద్ద శ్రీయుతులు ఎం. మునుస్వామి, ఎ. విక్టర్, ఎ. సుజన్‌రాజ్, యం.యన్. రెడ్డి, ఎ.యం. రెడ్డి, పి.యం. రెడ్డి, బాబురావులు నిరశనవ్రతం ప్రారంభించారు.

వీరితో సంఘీభావంగా శ్రీయుతులు యం. వి. రావు, యం. యస్. రామ్‌వందర్‌లు 24 గంటల నిరశనవ్రతం ప్రారంభించారు.

తిరువూరులో బ్రాంచియూనియన్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. వెంకయ్య. నూజివీడులో బ్రాంచియూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ అన్నవరం సుబ్బారావుగారి నాయకత్వాన, శ్రీయుతులు యన్.వి. సారథి, టి. వి. ప్రసాదు, యస్. లాల్. వి. రాధాకృష్ణ, యన్. రామారావు నిరశనదీక్ష జరుపుతున్నారు.

గుంటూరు

ఆర్. టి. సి. గుంటూరు డిపో నుండి 10 మంది కార్మికులతో నేడు నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి.

గుంటూరు ఆర్.టి.సి బస్‌స్టాండ్‌ముందు ఏర్పాటు చేయబడిన నిరాహారదీక్ష శిబిరంవద్ద భారీ సత్సంగం కలిగించాయని. యీ నౌక తీర నిరాహారదీక్ష ప్రారంభంలో ఆర్. టి. సి. ప్రాంతంలోని లక్ష్యంపై కాల్పులు సాగి కార్మికుల నిరాహారదీక్ష కుట్రమింపవలసి వచ్చిన పరిస్థితులను, వారి సమస్యలను, గురించి శ్రీ మల్లయ్యలింగం వివరించారు. ఆర్. టి. సి. కార్మికుల కోర్కెలను వివరించే పేపర్లు శిబిరంచుట్టూ పెట్టారు.

3 రోజులపాటు జరిపే నిరాహారదీక్షలో శ్రీయుతులు ఎస్.కె. కాశీయ్య, ఖాన్‌మియా, డక్కా రామకోటేశ్వరరావు, జి. మదార్, ఎస్. కుమారస్వామి, ఎం. సూర్యనారాయణ ఎం. డి. అఫదలీ, కె. సత్యనారాయణ, జి. అప్పయ్య ఎన్. వెంకటేశ్వరరావులు ఒక రోజు నిరాహారదీక్షలో శ్రీ అజీజుద్దీన్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

పొన్నూరు

పొన్నూరులో 3 రోజుల నిరాహారదీక్షలో శ్రీయుతులు డి. సత్యనారాయణ, అమ్మయ్యలు పాల్గొన్నారు.

వీరాలలో నేడు ప్రారంభమైన ఆర్. టి. సి. కార్మికుల 3 రోజుల నిరాహారదీక్షలో శ్రీయుతులు ఎన్. సుబ్బారావు, పి. సుబ్రహ్మణ్యం, మల్లిఖార్జునరావు, పి. శీతారామయ్య, కె. ఆర్. కె. మూర్తి పాల్గొన్నారు.

తెనాలి

తెనాలిలో ప్రారంభమైన ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కార్మికుల 3 రోజుల నిరాహార దీక్షలలో శ్రీయుతులు ఎన్. ఎమ్. జనార్దనరావు, ఎన్. ఎన్. రాజు, ఎం. హరిప్రసాద్ జి. వి. కొత్త ఈదర అమరేశ్వరరావులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష ప్రారంభంలో శ్రీ ఈదర సాంబశివరావు, పి. కృష్ణమూర్తి మాట్లాడారు.

ఒంగోలు

ఒంగోలులో నేడు ప్రారంభమైన ఆర్. టి. సి, కార్మికుల 3 రోజుల నిరాహార దీక్షలో శ్రీయుతులు జిలానీ, జి. రామమూర్తి, మరొకరు పాల్గొన్నారు.

రేపల్లె

రేపల్లెలో నేడు ఆర్. టి. సి. కార్మికుల నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. 3 రోజుల యీ నిరాహార దీక్షలలో మొత్తం 6 గురు కార్మికులు పాల్గొంటున్నారు.

హైద్రాబాదులో

ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు ఒక ప్రకటనచేస్తూ యిలా అన్నారు: జీతాల స్కేళ్ళ పెంపు, జీవన వ్యయసూచి పెరుగుదలతో కరువుభత్యం విలీనం, మోటారు రవాణావట్టం నిబంధనలను, మెయింటినెన్సు సిబ్బందికి వర్తింప చెయ్యటం, ప్రమాదాలకు సంబంధించిన ఒడంబడిక, ప్రయాణీకుల దాష్ట్యత వగైరా విషయాల్లో రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్, ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, యూనియన్ యిచ్చిన పిలుపు మేరకు ఆంధ్రదేశంలోని అన్ని డిపోల

(మిగతా 2 వ పేజీలో)



విదేశాలలో స్థిరపడిన భారతీయ శాస్త్రజ్ఞులను స్వదేశానికి ఆకర్షించటానికి యత్నాలు
—by agreement with Sankar's Weekly.

వీరవియత్నాం రాడార్ బాలుడు 'తా క్వాంగ్ తీ'

టోక్యో, అక్టోబరు 28

గత మూడేళ్ళ కాలంలో అమెరికా చేసిన అనేక వందల వైమానిక, నౌకా దాడులను గురించి హెచ్చరించిన 11 ఏళ్ళ వియత్నాం బాలుడు తా క్వాంగ్ తీ విచిత్ర ఉదంతం నేడిక్కడ తెలియ వచ్చింది.

సముద్ర తీరంలో హోరున వర్షం కురుస్తున్న సమయంలో కూడా విమానాలకు రాకను తా క్వాంగ్ తీ గుర్తించగలడని వియత్నాం వార్తాసంస్థ పేర్కొంది.

హానోయికి నైదుతి దిశగా 120 మైళ్ళలో వున్న తా క్వాంగ్ తీ గ్రామం పై జరిగిన 600 వైమానిక, నౌకా దాడుల్లో ఎక్కువ నష్టం కలుగకుండా ఉండటానికి సకాలంలో అతను చేసిన హెచ్చరికలే కారణమని తలచబడుతోంది.

శత్రు విమానాల రాక విషయాన్ని పసిగట్టగానే తా క్వాంగ్‌తీ ఒక భారీబాంబు పెంకుపై సుత్తెతో ఒక్కమారు కొట్టి శబ్దం చేస్తాడు. శబ్దం వినగానే గ్రామస్థులందరూ రక్షణ స్థావరాల్లోనికి తేరుకొంటారు.

శత్రు విమానాలు గ్రామానికి దూరంగా వెళ్ళేటప్పుడు తా రెండుమార్లు దాంబు పెంకుపై మ్రోగిస్తాడు. గ్రామస్థులప్పుడు తమ కార్యకలాపాలను యథాప్రకారంగా కొనసాగించు కుంటారు.

ఒరిస్సా రాష్ట్రానికి పెను తుపాన్

పలాసా ప్రాంతంలో రైళ్ళరాకపోకలకు అంతరాయం

భువనేశ్వర్, అక్టోబరు 28

గత 36 గంటలుగా ఒరిస్సాతీర ప్రాంతమంతా కుండపోతగా వర్షం పడుతుంతోపాటు హోరుగాలులు వీస్తున్నాయి.

పల్లపు ప్రాంతాలు జలమయమయినాయి. అనేక గ్రామాలకు గ్రామాలేమునిగిపోయాయి. గంజాం, పూరీజిల్లాల్లో పేలాదియిండ్లకప్పులు లేచిపోయాయి. కొబ్బరితోటలు నాశనం అయిపోయినాయి.

రైళ్ళ రాకపోకలకు అంతరాయం

పలాసా తదువరి రైల్వేమార్గం జలమయం కావడంవలన హైద్రాబాద్ - పూరీ ఎక్స్ ప్రెస్, ప్యాసింజరు రైళ్ళు వాల్తేరు వరకే ప్రయాణం చేస్తాయి.

'పూరీ' నుండి రావలసిన రైళ్ళు వాల్తేరు నుండి బయలుదేరుతాయి.

ఇక్కడికు 84 కిలోమీటర్ల దూరంలో వున్న కలుపాడ ఘాట్‌కు రెవిన్యూ మంత్రి శ్రీ సురేంద్రనాథ్ పట్నాయక్ హుటాహుటిన తరలి వెళ్ళారు. ఇక్కడి చిల్కా సరస్సు పొంగి చాలాప్రాంతాలు జలమయమయ్యాయి. వరద ప్రాంతాల్లోని వారిని రక్షించడానికి వెళ్ళిన రక్షణ దళం ఆ ప్రాంతాన్ని చేరుకోలేక తిరిగి వచ్చేసింది.

నిరకార్పూరు, తాపాగ్ రైల్వే స్టేషన్ల మధ్య ప్రాంతమంతా రెండడుగుల లోతు నీటితో నిండి యుందని ఒక రైల్వే అధికారి తెలియచేశారు. పూరి, ఖుర్దా, పలాస రైల్వే స్టేషన్ల మధ్యప్రాంతం ప్రమాద ప్రాంతంగా ప్రకటించినట్లు ఆ అధికారి తెలియ చేశారు.

పూరీ పట్టణంలో సముద్ర మట్టానికి తక్కువగావున్న ప్రాంతాలన్నీ తీవ్రతుఫాన్ ఫలితంగా జలమయమయ్యాయి. ఈ రోజు ఉదయం వరకు తుఫాను గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వీస్తోంది.

రీతాంగ్ గ్రామం పూర్తిగా నీటితో నిండి పోయింది. రైల్వే సిబ్బంది క్వార్టర్ల లోకి నీరు ప్రవేశించింది. 60 మంది ప్రజలు రైల్వే ప్లాట్‌ఫారం మీద తలదాచుకున్నారు.

పూరీలో కూడా రైల్వే క్వార్టర్లలో నీరు ప్రవేశించింది. ఈరోజు ఉదయం వరకూ భువనేశ్వర్, కటక్‌లలో కుంభవృష్టిగా వర్షం కురుస్తోనే వుంది. భువనేశ్వర్, కటక్‌లలో 219.257 సెంటీమీటర్ల వర్షం పడింది.

గంజాం జిల్లా, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో సంబంధం తెగిపోయింది.

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు

ఐక్యసంఘటనకు 44 కాంగ్రెస్‌కు 35 స్థానాలు

మద్రాసు, అక్టోబరు 28

నేటి సాయంత్రం 6-30 వరకు అందిన ఫలితాలను బట్టి డి యం. కె., స్వతంత్ర పార్టీ, భారత కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్, మార్క్సిస్టుపార్టీలతో ఏర్పడిన ఐక్య సంఘటనకు 44 సీట్లు, కాంగ్రెస్‌కు35 సీట్లువచ్చాయి.

ఐక్యసంఘటన పార్టీల్లో డి. యం. కె. కు 35.

స్వతంత్రపార్టీకి : 3
ముస్లీంలీగ్‌కు : 4
కమ్యూనిస్టుపార్టీకి : 1
మార్క్సిస్టుపార్టీకి 1 సీట్లు వచ్చాయి.

కాంగ్రెస్‌కు యింతవరకు 35 సీట్లు వచ్చాయి.

కార్పొరేషనులోని మొత్తం 120 స్థానాలలో యింతవరకు 79 స్థానాల ఫలితాలు ప్రకటింపబడ్డాయి.

మాజీ మేయర్లు, ప్రస్తుత డి. యం. కె. సభ్యులైన శ్రీయుతులు ఆర్. సంబందం, చిట్టిబాబులు ఓడిపోవటం ఈ ఎన్నికల్లో మరో విశేషం.

డి. యం. కె. కు చెందిన మరో మాజీ మేయరు శ్రీ వి. మునిస్వామి గెలుపొందారు.

మార్కెట్టు అక్రమ వసూళ్ళకు నిరసన

చీరాలలో నిరశనదీక్ష కొనసాగింపు

చీరాల, అక్టోబరు 28

చీరాల మున్సిపల్ కూరగాయల మార్కెట్టు అక్రమ వసూళ్ళకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష కొనసాగుతున్నది.

ఈ సందర్భంగా మున్సిపల్ మార్కెట్టు వద్ద బహిరంగసభ జరిగింది. పట్టణంలో వున్న అన్నిప్రజాసంఘాలు. రాజకీయపార్టీలు నిరాహారదీక్షను బలపరుస్తూ సహకారం యిచ్చాయి.

మున్సిపల్ కౌన్సిల్‌వారు ప్రజాధనాన్ని ఎలా దుర్వినియోగపరుస్తున్నదీ మున్సిపాలిటీ నిధులను కాంట్రాక్టు రూపేణా ఎలా స్వాహా చేస్తున్నదీ వారు తెలియజేశారు.

సామాన్యవేదలు మార్కెట్టులో కూరగాయలు అమ్ముకొని జీవించడం కష్టంగా వున్న ఈ రోజుల్లో 15 పైసలు వసూలు చేయవలసినవాటికి 50 పైసలు నుండి 75 పైసలు, 50 పైసలు నుండి 2 రూపాయల్ల వరకు వసూలు చేస్తున్నారు.

నిన్నటినుండి కూరగాయల వ్యాపారస్తులంతా గజెట్‌లో ప్రకటించిన దానికన్నా హెచ్చుయివ్వడానికి నిరాకరించారు. వీరు జిల్లా అధికారులకు విజ్ఞప్తులు పెట్టారు.

బహిరంగ సభకు శ్రీ వి. అబ్రహం అధ్యక్షత వహించారు.

ఎం. రాజగోపాలరావు, కె. సత్యనారాయణ, పి. శ్రీరాములు, వి. అంజయ్య, సయ్యద్ మస్తాను, సిద్ధాంతి ప్రసంగించారు.

కురిక్కళ్‌కు కేరళ అసెంబ్లీ శ్రద్ధాంజలి

తిరువనంతపురం అక్టోబరు 28

రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి శ్రీ ఎం. వి. ఎ. అహమ్మద్ కురిక్కళ్ మృతికి కేరళ అసెంబ్లీ సానుభూతి వ్యక్తపరుస్తూ నేడు శ్రద్ధాంజలి ఘటించింది. సంతాప సూచకంగా సభ వాయిదా వేశారు.

వియత్నాం సమరాంగణం

వీతాంగ్ చేతిలో 'న్యూజెర్స్' భంగపాటు

ప్రపంచంలోకల్లా పెద్దదైనఅమెరికాయుద్ధనౌక

హాంకాంగ్, అక్టోబరు 28

అమెరికా యుద్ధ నౌక న్యూజెర్సీపై వియత్నాంగ్ దళాలు నిన్న కాల్పులు జరిపి ఏర్పాటు చేయబడిన నిరాహారదీక్ష శిబిరంవద్ద భారీ సత్సంగం కలిగించాయని. యీ నౌక తీర నిరాహారదీక్ష ప్రారంభంలో ఆర్. టి. సి. ప్రాంతంలోని లక్ష్యంపై కాల్పులు సాగిస్తున్నదని హానోయ్ నుండి వియత్నాం వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

మరో గుర్తు తెలియని యుద్ధ నౌక వీహో ప్రాంతంలో కాల్పులు జరుపుతున్నదని యీవార్తాసంస్థ తెలిపింది.

కొరియా యుద్ధంలో యీ పెద్ద యుద్ధ నౌకను అమెరికా ఉపయోగించింది. దీని బరువు 56000 టన్నులు, ప్రపంచంలోకల్లా పెద్ద యుద్ధనౌక.

విశాలాంధ్ర సంస్థలపై దుష్ప్రచారం: కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఖండన

విజయవాడ, అక్టోబరు 27

"విశాలాంధ్ర సంస్థలలో తీవ్ర సంక్షోభం" అంటూ విజయవాడ నుండి వెలువడే ఒక వారపత్రిక కథనాన్ని గురించి, వ్యాఖ్యానించమనికోరగా, పార్టీ ప్రముఖులలో ఒకరు యీ రోజు "విశాలాంధ్ర విలేకరి"కి యీ విధంగా చెప్పారు:

"రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో మెజారిటీ గ్రూపు, మైనారిటీ గ్రూపులు అంటూ ఏమీ లేవు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శిగా శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు స్థానే, శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణను ఎన్నుకోవాలనేనిర్ణయం మోదట ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గంలోనూ, 1967 ఆగస్టులో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితిలోనూ ఏకగ్రీవంగాచేయబడింది. ఈ రెండు సమావేశాలకు శ్రీ రాజగోపాలరావు హాజరయ్యారు. ఈ నిర్ణయాన్ని ఆమోదించారు.

కాని, 1968 మే లో యీ నిర్ణయాన్ని అమలుజరపటానికి ప్రయత్నించగా, శ్రీ పరిదారని ఒక పక్క అంగీకరించుతూనే రాజగోపాలరావు వ్యతిరేకించారు. పార్టీ నిర్ణయాలను ఒక పార్టీ సభ్యుడు అమలుజరపకపోవడం అసాధారణమైనప్పటికీ, కొన్ని అనివార్య కారణాలవల్ల, అయన పదవీ కాలాన్ని 1968 డిశంబరు వరకు కొనసాగించటానికి ప్రదేశ్ కార్యవర్గం అంగీకరించవలసి వచ్చింది.

"ప్రదేశ్ కౌన్సిలులో గాని, విశాలాంధ్ర విజ్ఞాన సమితిలో గాని, శ్రీ రాజగోపాలరావు వైఖరిని బలపరచేవారు ఎవ్వరూలేరు. అందుచేత సంస్థలోని పార్టీ సభ్యులను, ఉద్యోగులను గందరగోళ పరచటానికి శ్రీ రాజగోపాలరావు చేసిన ప్రయత్నం వల్లనే, యిటీవల కొన్ని చిక్కులు ఏర్పడ్డాయి. సంస్థ యొక్క రవాణా దుర్వినియోగం (మిస్‌అప్రోప్రియేషన్) చేశాడనే ఆరోపణ క్రింద, స్వతంత్ర అడ్డు ప్రింటర్స్ నేనేజరు శ్రీ యం. కోసయ్య 19 వ తేదీన సస్పెండ్ చేయబడ్డారు. శ్రీ కోసయ్య ధనం దుర్వినియోగ పరిచారని ఒక పక్క అంగీకరించుతూనే అవరణలో, ప్రొసీజర్ పేరుతో అయనను శ్రీ రాజగోపాలరావు వెనుక వేసుకొని వచ్చారు. వీరి యీ వైఖరి వల్ల సంస్థను ఆర్థికాలిక యిబ్బందులు కల్గిన మాట వాస్తవమే.

కాని, ప్రదేశ్ పార్టీ నాయకత్వం, సంస్థలోని పార్టీగ్రూపు, విజయవాడపట్టణ పార్టీ నాయకత్వం, శ్రీ రాజగోపాలరావు శ్రేయోభిలాషులు ఐక్యంగాచేసుకున్నపరిణతంగా శ్రీరాజగోపాలరావు పార్టీ నిర్ణయాలను అమలుజరపుటకు అంగీకరించారు. ఈ నెల 23 వతేదీ సాయంత్రం విశాలాంధ్ర అవరణలో బహిరంగసభ జరిపి, పార్టీకి వ్యతిరేకంగా ఉపన్యసించటం, కార్మికులను, ఉద్యోగులను రెచ్చగొట్టిప్రయత్నంచేయటంతప్ప నిజానికి శ్రీరాజగోపాలరావు అమోదించారు. పార్టీ నిర్ణయాలకు బద్ధుడనై వుంటానని ప్రదేశ్ కార్యవర్గంముందు చెప్పారు. విశాలాంధ్ర విజ్ఞానసమితి కార్యదర్శి పదవికి రాజీనామాను సమర్పించారు. 27 వ తేదీన జరిగిన విజ్ఞాన

(మిగతా 8 వ పేజీలో)

అమెరికా వైమానిక దళాధికారి గల్లంతు

విశాఖపట్టణం, అక్టోబరు 28

గత శుక్రవారంనాడు అదృశ్యమైన రియర్ అడ్మిరల్ సి.ఎల్. భండారి అమెరికా వైమానిక దళానికిచెందిన ఒక కెప్టెన్‌కోసం గాలింపు రెండవ రోజు కూడా కొనసాగుతూంది.

వీరిద్దరూ గతశుక్రవారంనాడే కలకత్తా నుంచి విమానంలో ఇక్కడకు రావలసివుంది. కాని వాతావరణం సరిగ్గా లేకపోవడంవల్ల వారు ప్రయాణం చేస్తున్న విమానం భువనేశ్వర్‌కు మళ్ళించబడింది.

తరువాత ఈ అధికారులిద్దరు ఒక టాక్సీలో విశాఖపట్నానికి బయలుదేరినట్టుగా వార్తలందాయి. ఆ ప్రాంతంలో పరిశీలించి చూడగా శ్రీకాకుళం దరిదాపుల్లో రోడ్డు అంతా జలమయమై వుంది.

ఐక్యరాజ్య సమితి కుదుపున వచ్చిన అమెరికా వైమానిక దళ కెప్టెన్, రియర్ అడ్మిరల్ సి. ఎల్. భండారి అచూచి ప్రాంతం పరిశీలన నిమిత్తమై విశాఖపట్నం బయలుదేరారు.

యూనిటరీ ప్రభుత్వం పట్ల నిజలింగప్ప మోజు

అమృతసర్, అక్టోబరు 27

"భాషా రాష్ట్రాల మూలంగా దేశంలో అనైక్యత ఏర్పడిందని దేశంలో సమైక్యతకై యూనిటరీ ప్రభుత్వాన్ని ఏర్పరచే విషయమైయోచించేందుకు సైతం తన పార్టీ వెనుదీయదని" కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ అన్నారు.

భాషారాష్ట్రాలమూలంగా అనైక్యతఏర్పడే హెచ్చరించారు. ఈ దేశం ఏ ఒక్క మతానికి చెందిన వారిదికాదు. భారతీయులందరికి చెందినది అన్నారాయన.

కంటే యూనిటరీ ప్రభుత్వ విధానమే ఉందా లదితానుఅంటున్నానని నిజలింగప్పఅన్నారు.

అయన మతిలో గోష్ఠిలో మాట్లాడుతూ భారత దేశంలో భాషారాష్ట్రాల ఏర్పాటువల్ల ఎన్నో సమస్యలుత్పన్నమైనాయనీ రాష్ట్రాలకి రాష్ట్రానికిమధ్య పరిహద్దు తగాదాలవంటి ఈ సమస్యలు కొనసాగుతున్నట్లయితే ఈవిషయమై పునఃపరిశీలన అవసరమని తాను భావిస్తున్నానని అయన చెప్పారు.

మత ప్రాతిపదికపై వేరే రాష్ట్రాలు కావాలని డిమాండ్ చేసేవిచ్ఛిన్న కరశక్తులకుఆయన

ఆర్. టి. సి.

(1 వ పేజీ తరువాయి)

లోను, సెక్షన్లలోను ఉద్యోగులు నిరశన వ్రతాలు ప్రారంభించినట్లు వార్తలు ధారా ప్రవాహంగా అందుతున్నాయి.

ఈ నిరాహార దీక్ష 28 వ తేదీ నుండి మూడు రోజులపాటు జరుగుతుంది.

నగరంలో అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం ముందు, నగర బస్సుస్టాండ్ ముందు, చార్మినార్, దిల్‌సుఖ్‌నగర్, హుకటిపల్లి, బర్కత్‌పూరా, సికిందరాబాద్ డిపోలలోను నిరసన వ్రతాలు ప్రారంభ మయ్యాయి.

నిరశనవ్రతాలకు ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్ ప్రారంభోత్సం చేశారు.

వరంగల్లులో

వరంగల్లులో ఆర్. టి. సి ఉద్యోగుల యూనియన్ కార్యకర్తలు శ్రీయుతులు బి. విఆర్ నరసయ్య, ఆర్. గోపాల్, ఎన్. చక్రపాణి నేడిక్కడ నిరశన వ్రతం ప్రారంభించారు.

తాడేపల్లిగూడెంలో

నేడిక్కడ ఆర్. టి. సి డిపోముందు ప్రారంభమైన నిరాహారదీక్షలో శ్రీయుతులు జి. మస్తాన్, జి. రామారావు, డి. సత్యనారాయణ, టి. కృష్ణారావు, పి. శివరామరాజు, పి. కృష్ణంరాజు, యం. సూర్యనారాయణ రాజులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ బోధనాభాషగా తెలుగు

తిరుపతి, అక్టోబరు 28

వచ్చే సంవత్సరంనుండి వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెండుసంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సులో తెలుగు బోధన భాషగా ప్రవేశపెట్టబడుతుందని వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు నిన్న యిక్కడ చెప్పారు.

క్రమంగా మూడేళ్ల డిగ్రీ కోర్సులో కూడా తెలుగు బోధనాభాషగా చెయ్యబడుతుందనికూడా అయన వెల్లడించారు.

కృష్ణానదీ లోయలో వజ్రాల నిధులు

అన్వేషణకై నిపుణుల బృందాల నియామకం

విశాఖపట్నం, అక్టోబరు 27

ఆంధ్రప్రదేశ్ కృష్ణానదిలోయ ప్రాంతాలను వజ్రాలుదొరికే అవకాశాలకై అన్వేషించే నిమిత్తం, నిపుణులబృందాలను రెండిని తానువంపినట్లు, జాతీయఖనిజఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ భగవాన్‌సింగ్ నేడిక్కడ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కడప ప్రాంతంలో అపారమైన వజ్రాలనిధులు దొరికే అవకాశం వుందనిప్రఖ్యాత శాస్త్రవేత్తడాక్టర్. సి. వి. రామన్ యిటీవల హైద్రాబాద్‌లో చెప్పిన విషయం పాఠకులకు విదితమే.

స్టీల్‌మిల్ ఫర్నీసులో ఉపయోగించబడే కడ్డీలను, గుండ యినుము నుండి రూపొందించడానికి దస్తూర్ అండ్ కంపెనీలో జాతీయ ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ ఒక ఒప్పందానికి వచ్చినట్లుకూడా శ్రీ సింగ్ తెలియజేశారు.

బైలదిల్లావద్ద ఒక నూతన గుండియినుము గనికి కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నవంబరు 10 న ప్రాథమిక ప్రారంభం చేస్తారని శ్రీ భగవాన్‌సింగ్ అన్నారు.

తుపాను ఫలితంగా 5 రైల్వేస్టేషన్లకు నష్టం

ధనుష్కోడి, అక్టోబరు 28

తుపాను ఫలితంగా ఒరిస్సా రాష్ట్రంలో కనీసం అయిదు రైల్వేస్టేషన్లలో కప్పులు ఎగిరిపోవటమో, గోడలు కూలిపోవటమో జరిగిందనీ, అనేకచోట్ల సిగ్నల్ స్తంభాలు కూలి, రైలు పట్టాలపై పడ్డాయని ఒక రైల్వే ప్రతినిధి చెప్పారు.

బీహార్‌లో వామపక్ష ఐక్యసంఘటన యత్నాలు

ప్రజా సోషలిస్టులు ముందడుగు వేయాలి

కమ్యూనిస్టుపార్టీ విచార ప్రకటన

పాట్నా, అక్టోబరు 28

బీహార్‌లో వామపక్ష ప్రజాతంత్ర పార్టీల ఐక్యసంఘటనను ఏర్పరచే నిమిత్తం జరిపే ప్రయత్నాలు ఇప్పటి దాకా పురోగమనం కానందుకు విచారాన్ని వ్యక్తపరుస్తూ బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ వర్గం నేడు ప్రకటించింది.

గత కొన్ని నెలలుగా కమ్యూనిస్టుపార్టీ ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి, లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్ నాయకుల మధ్య సంభాషణలు జరిగినప్పటికీ ఇప్పటివరకూ పురోగతం కాలేదు. బీహార్‌లో రాష్ట్రపతి పాలన ఏర్పడినప్పటినుండీ, అంగీకృత కనీస కార్యక్రమం ప్రాతిపదికపై కమ్యూనిస్టుపార్టీ, పి. ఎస్. పి, ఎస్. ఎస్. పి. మార్క్సిస్టు, లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్‌లతో ఐక్యసంఘటనను ఏర్పరచాలని మధ్యంతర ఎన్నికల అనంతరం సుస్థిరమైన వక్కటి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పరచాలనే ఆశయంతో కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించింది. అందుకై కనీస కార్యక్రమ ముసాయిదాను తయారుచేసి అది మిగిలిన పార్టీలకు తెలియపరిచింది.

ఇటీవల పి. యస్. పి. నాయకులు ఐక్య సంఘటన విధానానికి అభ్యంతరాలు లేవనీకా రని ప్రకటన లెలిపింది.

ఈ పి. ఎస్. పి. నాయకులు అంగీకృత కనీస కార్యక్రమం ప్రాతిపదికపై కమ్యూనిస్టుపార్టీలో ఐక్యసంఘటనలో చేరటానికి తాము ఇష్టపడటంలేదనీ, అంతేగాక ఎన్నికల అనంతరం కూడా ఈ లక్ష్యంలో కలసిన ప్రభుత్వంలో చేరే విషయమై ముందుగా ఏ విషయమూ చెప్పలేమనీ అంటున్నారు.

ఈ అభ్యంతరం లేవదీయటం అన్నది పి.ఎస్ పి. కి అభివృద్ధి నిరోధక పక్షాల పట్ల దాగిఉన్న ఇష్టంగాని, లేక మధ్యంతర ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌తో కలసి ఐక్య సంఘటనను ఏర్పరచాలన్న దుగ్ధతో కూడిన దురాశగాని కారణమని రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా విమర్శించింది.

ఈపేదానాలు, తప్పుడుఆలోచనలూ విచ్ఛిన్న కరమైనవిగా కమ్యూనిస్టుపార్టీ భావిస్తోంది. రెండు, సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వం వల్ల వచ్చిన అనుభవం, కాంగ్రెస్ వ్యతిరేక వాతావరణం ప్రాతిపదికపై కాంగ్రెసును ఓడించడం మాత్రమే సుస్థిర, ప్రజ్ఞావంతమైన ప్రభుత్వస్థాపనకు చాలదన్న విషయం రుజువైంది.

అలాటి ప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికలముందు రచించిన అంగీకృత కనీస కార్యక్రమం ప్రాతిపదికపై రాజకీయ ఐక్యత అత్యవసరం అని ప్రకటన తెలిపింది.

అంటేగాక, అభివృద్ధి నిరోధక పక్షాలైన జనసంఘ్, జనతాపార్టీలలో కూడిన ఉమ్మడి ప్రభుత్వం సుస్థిరతనుగాని, ప్రజాయత అభివృద్ధికర పరిపాలనను గాని హామీ ఇవ్వలేదనే విషయంగూడా దృష్టిలో ఉంచుకోవాలి. కాబట్టి ఏకాభిప్రాయం గలిగిన వామపక్ష ప్రజాతంత్ర పక్షాల ఐక్య సంఘటన, అంగీకృత కనీస కార్యక్రమం ప్రాతిపదికపై బీహార్ ప్రజలచే ఎన్నుకొనబడి, ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు సేవచెయ్యగలదని కమ్యూనిస్టుపార్టీ నమ్ముతున్నది అని ప్రకటన పేర్కొంది.

అంటేగాక, వామపక్ష ప్రజాతంత్ర పక్షాల మధ్య సీట్ల సంపర్కం, ప్రజాస్వామ్య, ఓట్లను వీలరీయకుండా పుంటేందుకు మార్గమ్ము ఉద్దేశించబడింది.

అంటే అంగీకృత కనీస కార్యక్రమం లేనిదే, ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయంలేనిదే వట్టి సీట్ల సంపర్కాన్ని చేసుకోవటం వల్ల ప్రస్తుత పరిస్థితులలో బీహార్ ప్రజలకు ఎట్టి ప్రయోజనం చేకూరదని కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నది.

కాబట్టి అంగీకృత కనీస కార్యక్రమం ప్రాతిపదికపై ఐక్య సంఘటనను ఏర్పరచేందుకు అంగీకరించాల్సిందిగా ఒకే తరహా ఆశయాలుగల వామపక్ష ప్రజాతంత్ర పార్టీల నాయకులప్రకటన మరొకసారి విజ్ఞప్తి చేసింది.

మధ్యంతర ఎన్నికలలో విజయం సాధించిన అనంతరం ప్రభుత్వం, ఏర్పాటుకు తమ సంసిద్ధతనుప్రకటించాల్సిందిగూడా కమ్యూనిస్టుపార్టీ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

రు. 20 లక్షల జపాన్ వస్త్రాల పట్టివేత

బొంబాయి రేవులో

బొంబాయి, అక్టోబరు 28

బొంబాయి ఓడరేవులో నేడు అవినీతి నిరోధకశాఖ అధికారులు 20 లక్షల రూపాయల విలువైన జపాన్ వస్త్రాలను, చేతి గడియారాల భాగాలను పట్టుకున్నారు.

పై వస్తువులు దాచబడిన 91 పెట్టెలను వారు స్వాధీనం చేసుకున్నట్లు తెలియవచ్చింది. ఓడను నిర్బంధించి అందులో వున్న 11 మందిని దర్యాప్తు నిమిత్తం అరెస్టు చేశారు.

సిర్పూర్‌లో జీపు ప్రమాదం

ఇద్దరు ప్రయాణీకుల మృతి

హైద్రాబాద్, అక్టోబరు 28

ఆదిలాబాద్‌జిల్లా, సిర్పూర్‌లో శనివారం నాడు నడిచి వెళ్తున్న యిద్దరు వ్యక్తులను జీపు ఢీకొన్న ఫలితంగా అక్కడి కక్కడే రాములనేవ్యక్తి మరణించాడు. హాస్పిటల్‌కు తీసుకువెళ్తుండగా పోచయ్య అనే అతను చనిపోయాడు.

జీపు ఈ ప్రమాదం తర్వాత ప్రక్కనున్న చెరువుగుంటల్లోకి కూడుకుపోయింది. సర్పిక్క్ ఫ్యాక్టరీకి చెందిన ఆ జీపు డ్రైవరు హాస్పిటల్లో అపస్మారక స్థితిలో ఉన్నట్లు అధికారవర్గాలు తెలుపుతున్నాయి.

సిర్పూర్-కాగజ్‌నగర్ పోలీసులు కేసు నమోదుచేసి, విచారణ ప్రారంభించారు.

గిరిజన విద్యార్థులకు అదనపు భోజన అలవెన్సు

హైద్రాబాద్, అక్టోబరు 28

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోవున్న గిరిజన హాస్టళ్లలోని విద్యార్థులకు నవంబర్ 1 వ తేదీ నుండి రు. 5లు అదనపు భోజన అలవెన్సుగా ఇవ్వబడుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్రంలో మొత్తం 20 వేల మంది గిరిజన విద్యార్థులున్నారు.

గిరిజనులకు 6 ఎకరాల భూమి

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన

విజయవాడ, అక్టోబర్ 28

నాలుగవ ప్రణాళికలో ప్రతి గిరిజన కుటుంబానికి 6 ఎకరాలకు పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. గిరిజనులలో వ్యవసాయం పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ విధానం బాగా దోహదపడుతుందని గిరిజన సంక్షేమశాఖా మంత్రికి శ్రీ యస్. సిద్ధారెడ్డి తెలియచేశారు.

అక్కడక్కడవున్న 5 లక్షల మంది గిరిజనుల గ్రామాలను కలుపుతూ కమ్యూనికేషన్లు అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని పత్రికా విలేకరులకు మంత్రి తెలియచేశారు. పోడు వ్యవసాయాన్ని నిరుత్సాహ పరిచేందుకే ప్రభుత్వం ఈ విధానాలను చేపట్టుతుందని తెలియచేశారు. గిరిజనులకు కేటాయించే 6 ఎకరాలలో మూడు ఎకరాలు మాగాణి, మిగతా మూడు ఎకరాలు మెట్ట పుంటుందని ఆయన తెలియచేశారు. ప్రభుత్వ యాజమాన్యానగల గిరిజనసంక్షేమ హాస్టళ్ళలో ప్రస్తుతం ఇస్తున్న నెల వారీ గ్రాంటు 15 రూపాయలనుండి 20 రూపాయలకు నవంబరు 1 నుండి పెంచటం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

దేశమంతటా హరిజనుల దుర్భర దుస్థితి

గౌహతి, అక్టోబరు 28

దేశమంతటా అంటరానితనం, అగ్రకులాలవారమని చెప్పుకుంటున్నవారు హరిజనుల్ని, ఇతర షెడ్యూల్‌కులవారిని పెడుతున్న ఇక్కట్లు ఎంత ఘోరంగా ఉన్నదీ ఈ క్రింది నిజాలు తెలుపుతున్నాయి.

గాంధీజీ పుట్టిన పోరబందర్‌లోనే హరిజనులు అందరితోపాటు వీధికుళాయిల వద్ద నీళ్ళు పట్టుకోకూడదు. వారికి వేరే గుడాయిలు ఏర్పాటు చేశారు.

మధ్యప్రదేశ్‌లోని రాట్లాంలో హరిజనులు మీసాలను పైకిపెంచకూడదట! కొంతకాలం క్రితం ఒక యువకుడు ఈ పద్ధతిని వ్యతిరేకిస్తే అక్కడో పెద్ద దాడి జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ,జమ్మూలలో హరిజనులు 'అగ్రకులాల' బావుల స్నానమాడే తటాకాలను తాకరాదు.

మధ్యప్రదేశ్‌లో కొన్నిచోట్ల హరిజన మహిళలు వెండిఒడ్డాణాలు ధరించరాదట! మద్రాసు రాష్ట్రంలో వైదేహి ప్రాంతంలో హరిజనులు సైకిళ్ళనుకూడా ఎక్కరూడదట! అది గూడా సాంఘిక నేరమేనట.

1965 లో కేంద్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖచే నియమింపబడిన ఒక కమిటీ అధ్యయనంలో ఈ విషయాలన్నీ వెల్లడైనాయి. వివిధ అంటరానితనం విధానాలు, వాటి నివారణా విధానాలు అన్న విషయమై ఈ బృందం దేశమంతటా తిరిగి అధ్యయనం చేసింది ఈ బృందం ఇంకా రాజస్థాన్‌లో పర్యటించలేదు. మూడు నెలల్లో ఈ బృందం తన రిపోర్టును సమర్పిస్తున్నది.

ఈ కమిటీ అధ్యయనంలో తెలుసుకున్న విషయాలను గూర్చి, కమిటీ ప్రతినిధి శ్రీ విలయ పెరుమాళ్ వివరిస్తూ, పై విషయాలు చెప్పారు.

షెడ్యూల్‌కులాల విద్యా, ఆర్థిక రంగాలలో అభివృద్ధి విషయాలనుకూడా ఈ కమిటీ అధ్యయనం చేస్తున్నది.

మహారాష్ట్ర ప్రభుత్వంచే అత్యుత్తమ అత్యంత అభివృద్ధికర పంచాయితీగా ఎన్నుకొనబడిన అకోలా పంచాయతీలో ఒక హరిజనుడు తాను ఉండే ఇల్లును వదలుకు బయటకు వెళ్ళిపోవ్చి వచ్చింది. కారణం ఇరుగుపొరుగుల వారి అభ్యంతరాలు, హిమాచల్ ప్రదేశ్‌లో కొన్నిచోట్ల హరిజనులు దుస్థితివర్ణవ్యవస్థ ఎంతలా ఉన్నాయంటే హరిజనులు కనీసం "అగ్రకులాల" వారి ఇళ్ళను తాకనైనా తాకరాదట!

ఇలా ఉండగా, విద్యా విషయమై కూడా వారు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు.

షెడ్యూల్డు కులాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, అలవెన్సులు వస్తున్నప్పటికీ అవి పెర్మిట్ అంతంలోనే లభిస్తున్నాయి. దానితో వారికి పాఠశాలల్లోను,కళాశాలల్లోను, చేరటానికే కష్టం అవుతున్నది.

కొన్ని ప్రాంతాలలో కొద్దిమంది షెడ్యూల్డు కులాల అభ్యర్థులు కొంత అర్థిక. విద్య, అభివృద్ధిని సాధించినప్పటికీ, కొంతమంది ఇంకా 16 సంవత్సరాల క్రితం ఏస్థితిలో ఉన్నారో ఆ స్థితిలోనే ఉన్నారు.

షెడ్యూల్డు కులాలవారి ఈ స్థితికి ఒక కారణం-కొనసాగే సభ్యులు, వివిధ స్థానిక సదస్సుల ఎన్నికలు, సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాల్సిన ప్రజానాయకులు ఈ విషయంలో ఏదైనాచేస్తే 'హిందువుల' ఓట్లను కోల్పోతామనే భయంతో మాట్లాడకుండా ఉరుకుంటున్నారు.

ప్రభుత్వ సర్వీసులలో కూడా షెడ్యూల్డు తరగతులవారిని ఉద్యోగాలలో చేర్చుకోవటం అంతంత మాత్రంగానే ఉంటున్నది. కేంద్ర సర్వీసులలో మొదటి తరగతి ఉద్యోగాలలో 12½ శాతం ఉద్యోగాలు వారికి రిజర్వు చేయబడి ఉండగా, దాదాపు 3 శాతం మంది మాత్రం ఆ ఉద్యోగాలలో చేర్చుకొనబడుతున్నారు.

ఉత్తర వియత్నాం అధికారిక గుంటూరులో సన్మాన సన్నాహాలు

గుంటూరు, అక్టోబరు 28

గుంటూరుజిల్లా శాంతి సమితి ఆధ్వర్యాన స్థానిక ఇస్కస్ కార్యాలయంలో నిన్న సాయంత్రం సభ జరిగింది. ఈ సభకు శ్రీ జి. నారాయణ అధ్యక్షత వహించారు. ఉత్తర వియత్నామ్ కాన్సుల్ జనరల్ శ్రీ ఎన్. ఓ. ఎన్. హువా నవంబరు 17 న గుంటూరు వస్తున్న సందర్భంగా 30 వ తేదీన బహిరంగ సభ జరుపుటకై ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయబడింది.

ఈ ఆహ్వానసంఘానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షులు.

ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు గోళ్ళమూరి నారాయణరావు, కుమారి. జి. ప్రభావతి, కనపర్తి నాగయ్య, ఎన్. వి. ఎస్. నరసింహారావు,ఎ.ఆర్. నాళం, ఎం. బుల్లెయ్య కొల్లా వెంకయ్యలు, కార్యదర్శులుగా శ్రీయుతులు కె. ఎస్. రావు, జి. నాగేశ్వరరావు. డి. వి. అప్పారావు, ని. భీమారావు టి. సోమాదేవి, కోశాధికారిగా శ్రీ కె. బలరామరాజు నియమితులయ్యారు.

వివిధ కార్మిక, ప్రజా సంఘాల ప్రతినిధులను ఆహ్వానసంఘ సభ్యులుగా తీసుకున్నారు.

విశాల వసాళ్ళకు, మహాసభ నిర్వహణకు వివిధ సబ్ కమిటీలను నియమించారు.

(వి. వి.)

విల్సన్ విధానాలకు వ్యతిరేకత

రొడీషియా సమస్యపై

లండన్, అక్టోబర్ 27

రొడీషియాలో మైనారిటీ శ్వేత జాతీయుల పాలనను మరికొంత కాలం కొనసాగించవలసిందిగా కోరితే, బ్రిటిష్ ప్రధాని విల్సన్ ఇంకాతీవ్రమైన వొత్తిడిని ఎదుర్కొవలసి వుంటుంది.

విల్సన్ విధానాలపుఐక్యరాజ్య సమితిలోని కామన్‌వెల్త్‌దేశాలు, లేబర్‌పార్టీలోని పార్లమెంటుసభ్యులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. 3 సంవత్సరాలుగావున్న వివాదాన్ని పరిష్కరించేందుకు విల్సన్ జరుపుతున్న తుది సంభాషణలను వీరు నిశితంగా విమర్శిస్తున్నారు. రోడీషియా ప్రధాని ప్రకటించిన స్వాతంత్ర్యాన్ని బ్రిటన్ గుర్తించినట్లయితే మెజారిటీ నీగ్రోలపై మైనారిటీ శ్వేత జాతీయుల పాలన కొనసాగిస్తారు.

రోడీషియా సంభాషణలను నిరోధించేందుకు అనుగుణంగా ప్రచారం చేయాలని లేబర్‌పార్టీ పార్లమెంటు సభ్యులు నిర్ణయించారు. లేబర్ పార్టీలోని 80 మంది పార్లమెంటు సభ్యులు విల్సన్ విధానాలను వ్యతిరేకిస్తున్నారని తెలుస్తూంది.

చెరకు ధర పెంపుకు ఆందోళన

కార్యాచరణ సంఘంనిర్ణయం

విజయవాడ, అక్టోబరు 28

చెరకు టన్నుకు 125 రూపాయల చొప్పున ఫ్యాక్టరీల నుండి పొందేందుకుగాను తమ ఆందోళనను కొనసాగించాలని ఆంధ్ర ప్రదేశ్ చెరకు వ్యవసాయదారుల కార్యాచరణ సంఘం నిన్న తీర్మానించింది.

ఈ సమావేశం నిన్న పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగింది. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్ చక్కెర ఫ్యాక్టరీల కార్మిక సమాఖ్య నాల్గవ వార్షిక సమావేశం కూడా జరిగింది. ఈ సమావేశం చెరకు వ్యవసాయదారుల ఆందోళనను బలపర్చింది.

మూన్మతి నూనెశుద్ధి కర్మాగార విస్తరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 28

అస్సాంలోని మూన్మతి నూనెశుద్ధి కర్మాగారం ఉత్పత్తి శక్తిని 7½ లక్షల టన్నులనుంచి 12 లక్షల టన్నులకు పెంచాలని నిర్ణయం చేస్తున్నారు.

టెండరు నోటీసు

కన్నాయి కుముదవల్లి గ్రామ పంచాయితీ కార్యాలయము, తణుకు తాలూకా - పశ్చిమ గోదావరి జిల్లా వారిచే ఈ క్రింది పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 4-11-1968 వ తేదీ సాయంకాలం 3 గంటలకు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రము 5 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెంబరు	పని వివరము	ఎస్టిమేటు విలువ రూ.	డిపాజిట్టు రూ.	పని పూర్తి చేయు కాలము
1.	కన్నాయి కుముదవల్లి పంచాయితీ ఏరియాలోని పోశంశెట్టి సూరన్నగారి యింటిదగ్గరనుండి హరిజన పేట ఎరిమెంటరీ స్కూలు బిల్డింగు వరకు లేటరేటు మెటల్ వేయుటకు	5,000.00	250.00	4 మాసములు
2.	పంతెన దగ్గర నుండి అడదాల వెంకన్నగారి యింటివరకు లేట్ రేటు మెటల్ వేయుటకు	4,800.00	240.00	"
3.	హరిజన పేటలో కంకిపాటి సత్యం యింటిదగ్గర నుండి వీరి సుబ్బారావు యింటి వరకు మట్టి పని, స్పారీ రట్విష్ వేయుటకు.	600.00	30.00	"

టెండర్లు తెరవేయుటకు గాని, ఇచ్చుటకు గాని పంచాయితీకి అధికారము వున్నది. ఆఫీసు పనిచేయువేళలో వివరములు తెలిసికొనవచ్చును.

కంకిపాటి సుబ్బన్న,
సర్‌పంచ్. గ్రామ పంచాయితీ. కన్నాయి కుముదవల్లి,
తణుకు తాలూకా - పశ్చిమ గోదావరి జిల్లా.

అంధ్రప్రదేశ్ గవర్నమెంటు,
ఏలూరు ఫారెస్టు డివిజన్

నోటిఫికేషన్

ది 5-11-68 వ తేదీన మధ్యాహ్నం గం. 3.00 దిగువ సంతకము చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని ఏలూరు డివిజన్ జీడిగింజల రీజు యూనిట్లు బహిరంగ వేలములో జిల్లా ఫారెస్టు ఆఫీసు నందు విక్రయింపబడును. తదితర నిబంధనలకు ఈ ఆఫీసుతో సంప్రతింపవలెను.

[సం॥] వి. జానకి రామనాయుడు
జిల్లా అటవీశాఖాధికారి ఏలూరు.

టెండరు ప్రకటన

కపిలేశ్వరపురం గ్రామ పంచాయతీ [కృష్ణాజిల్లా]

Roc No. 181/67 A/D 26—0—68

ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు కపిలేశ్వరపురం గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 7—11—68 వ తేదీ గురువారం సాయంత్రం 3 గంటలవరకు కపిలేశ్వరపురం పంచాయతీ రిజిష్టర్డు కాంట్రాక్టరుల వద్దనుండి స్వీకరింపబడును. పైములో తీసుకొనబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరుతోపాటు నిర్ణయించిన డిపాజిట్టును యీ ఆఫీసులో చెల్లించి రశీదు జతపరచవలయును. వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
1.	దేవాలయం వీధినుండి మాదిగల శ్మశానము వరకు గల రోడ్డుకు సైడు గోడలుకట్టి క్వారి రబ్బీషు వేయుట	రు. 19,800-00	రు. 990-00
2.	తూర్పు హరిజనవాడలో పక్కా పాయిఖానాదొడ్డి కట్టుట	రు. 3,500-00	రు. 175-00
3.	పడమర హరిజనవాడలో పక్కా పాయిఖానాదొడ్డి కట్టుట	రు. 3,500-00	రు. 175-00

షరా 1—ప్రతి పనికి విడి విడిగా టెండర్లు దాఖలు చేయవలయును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
కపిలేశ్వరపురం గ్రామ పంచాయతీ.

సోవియట్ యూనియన్ గురించిన విశేషాలు తెలిపే గ్రంథం

(అక్టోబరు విప్లవానికి సంబంధించినది)

లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు	215 పే	1-80
మధ్యఆసియాలో సోషలిజం-రోసల్యాకోవ్	124 పే	1-00
సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర	988 పే	2-00
నా స్మృతిపథంలో లెనిన్ - క్లారాజెట్కిన్	115 పే	1-00
సోషలిజం.- వర్తమానం - భవిష్యత్తు - మొమొజాన్	85 పే	0-20
హిస్సార్ లోయ లుక్నిట్‌స్కీ	75 పే	0-35

★

పోస్టేజి అదనం ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరురోడ్, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్,
సుల్తాన్‌బజారు, హైద్రాబాద్.

ADMR

కాకులనుకొట్టి గద్దలకు వేస్తున్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు విధానాలు

పెద్దపారిశ్రామిక దార్లకు తగ్గింపురేట్లు, చిన్న వినిమయదార్లకు హెచ్చురేట్లు; పాదుపుపేరుతో ఉద్యోగులపై విపరీత పనిభారం

[విశాలాంధ్ర విలేకరి]

విద్యుచ్ఛక్తిబోర్డు ఉద్యోగులపై పని భారం హెచ్చించి వారిపై రకరకాల నిర్బంధాలను అధికారులు అమలుజరుపుతున్నారు. ఇందుకు వ్యతిరేకంగా విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు నేడు హైద్రాబాదులోని బోర్డు కార్యాలయం ఎదుట 48 గంటలు ధర్నా జరుపబోతున్నారు. పొదుపు పేరుతో ఉద్యోగుల పట్ల ఇట్టి అనుచిత, అక్రమ విధానం అవలంబించుతున్న విద్యుచ్ఛక్తిబోర్డు పాలన కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా ఉంది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు రెవెన్యూ ఆదాయం నులలో పనిభారం ఇటీవలి విపరీతంగా పెరిగింది. ఏ ప్రమాణంలో చూసినప్పటికీ ఈ పనిభారం ఎక్కువేనని ఎవరైనా అంగీకరించక తప్పదు. ఈ క్రింది టేబుల్‌ను బట్టి పని ఎంత ఎక్కువైందో గమనించవచ్చు.

	ప్రమాణం ప్రకారం మొదట నిర్ణయించినవి.	ప్రస్తుతం చూస్తున్నవి.
బిల్ కలెక్టర్	350 నుండి 500 వరకు, వినియోగదార్ల కనెక్షన్‌కు సంబంధించిన పని.	1200 వినియోగదారులకు సంబంధించిన పని.
ఎల్. డి. క్లర్కు	450	700 — 900
యు. డి. క్లర్కు	1500	5000
ఎక్కౌంటెంట్	3000	8000 — 15000
ఎస్. ఐ. బి. సి.	10 మంది బిల్ కలెక్టర్లు	20 మంది బిల్‌కలెక్టర్లు

కొత్త కనెక్షన్లు ఏ రోజురోజు ఎక్కువ అవుతున్నాయి. అట్టి పరిస్థితులలో విద్యుచ్ఛక్తి బోర్డు అదనపు ఉద్యోగులను నియమించకుండా ఆ భారాన్నంతటా ఉన్నవారిచేతనే చేయించుతూంది.

ఈ అదనపు పని చేయించడానికి అధికారులు "వెట్టిచాకిరీ" కూడా చేయించడానికి సంసిద్ధమయ్యారు. ఉద్యోగులకు కావలసిన కనీస సౌకర్యాలు అనగా కుర్చీలు, టేబుళ్ళు, లైట్లు, పరిపక్రమైనగాలి, వెలుతురుమరచి ప్రదేశాలు మున్నగు వివరాలతో ఎట్టి శ్రద్ధ తీసుకోవడంలేదు. ఉద్యోగులకు ఇటువంటి కనీస సౌకర్యాలుకల్గించాలని హైద్రాబాదులు నడే వదే ప్రాణినప్పటికీ అక్కడ ఉన్నఅధికారవర్గం త్రోసివేస్తున్నది. దీనికంతకూ ధనాభావమే కారణమని చెబుతున్నారు. ఇందువలన ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితులు దెబ్బతినడమేగాక కార్యక్రమాన్ని ఆపలు జరుపుతున్నారు. ఇప్పటికి దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు అధికారులు వీరి కోర్కెలను అంగీకరించలేదు.

పొదుపు కారణమా ?

తగినంత విద్యుచ్ఛక్తి పెంచడ పోవడానికి ధనాభావమే కారణమని అధికారులు అంటున్నారు. ఇది ఎంత నిజమో, కాదో ఈ క్రింది అంశాలను బట్టి తెలుసుకోవచ్చు.

1. నెలకు రు. 1,500 వ్యయంతో 10 మంది బిల్లుకలక్టర్లను విజయవాడలో నియమించడానికి అధికారులు వ్యతిరేకించారు. కాని, ఇదే పనికి పోస్టల్ ఖర్చులు రు. 2,500 అవుతున్నాయి.

2. "విద్

తెలంగాణాలో భూమిహక్కుల రికార్డు

నమోదులో రెవిన్యూ ఉద్యోగుల అక్రమాలు

భూములను తమపేర నమోదు చేయించుకొనుటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నైజాం రాష్ట్రంకంలో వారికి వందిమాగధులుగా వుంటున్న అనేక మందిని సంస్థానాధీశ్వరులుగాను, దేశముఖులుగాను, జాగీరుదారులుగాను నియమించి వేలాది యకరాల భూఖండాలను వారికి కట్టబెట్టి రైతులనుగాని, కూలీలనుగాని వారికి ఉడిగం చేసే వారలుగా చేసింది. దానికి వ్యతిరేకంగా ప్రజలు ఆంధ్ర మహాసభద్వారా ఆందోళన ప్రారంభించి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సాయుధ తిరుగుబాటు జరిపి సఫలీకృతంగా గ్రామీణ ప్రజల్లో చైతన్యం కలిగి ఎంతోకాలంగా తాము సమపాటోక్తి దున్నుకుంటూవున్న భూములు తమదేనని ఎవడబ్బసొమ్ము కాదని రైతులు నిర్ధారణకు వచ్చారు.

దాని వెంటనే పోలీసు చర్య జరగడం, సంస్థానాలను రద్దుపర్చడం జరిగిపోయిన తరువాత బూర్గుల ప్రభుత్వ హయాములో కౌలుదారీ శాసనాన్ని తెచ్చి మొట్టమొదటగా దాన్ని ఖమ్మంజిల్లాలో అమలుపర్చి బూనుకున్నారు. పట్టాలోవున్న అనేక లోపాలవల్ల అనేకమంది కౌలుదార్లు భూములకోల్పోవడం భూస్వాముల చిత్తులు, పుట్టబోయే బిడ్డల పేర కుటుంబ కమతాలక్రింద భూమి వర్గీకృతపడడం యావత్తూ జరిగిపోయింది.

ఇది ఇలా సాగిపోతున్న సమయంలో గ్రామాలలో అనాదిగా సేద్యంచేస్తూ అనుభవిస్తున్న భూములను సహితం లయోరైతుల పేర నమోదు చేయకుండా వారికి ఏలాంటి హక్కులు కలిగించకుండా గ్రామరికార్డులలో నమోదు చేయబడకుండావున్న భూములన్నింటిని రైతులహక్కులను గుర్తిస్తూ తగిన రికార్డు చేయించడంద్వారా రైతుసంఘం కమ్యూనిస్టుపార్టీ గావించిన ఆందోళన ఫలితంగా 1953-54 సంవత్సరంలో ప్రభుత్వం "కాసరాపహాణీ" తయారుచేయించి భూమిపైన ఖర్జా కలిగివున్న రైతులందరిని దానిలో నమోదుచేస్తూ వారి హక్కులను గుర్తించింది.

పట్వారీల మొక్కుబళ్లు

నైజాం కాలంలో గ్రామాలలో "గ్రామ దేవతలు"గా పరిగణిస్తూ ప్రజలను రాబందులుగా పీల్చుకుతినే గ్రామ పట్వారీలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో సాత పక్కిని మార్చి నప్పటికీ నవీన పద్ధతులో తమ మొక్కుబళ్ళు కొనసాగించుకుంటూవచ్చారు. తమకు లంచం ముట్టచెప్పిన రైతుల పేర్లు నమోదు చేయడం మువ్వనివారిని వదిలేయడం జరిగింది. దీని మూలనకూడా పేలాది కైతాంగానికి తమ హక్కులు ధృవపడలేదు. వాస్తవంగా భూమిపైన ఖర్జా కలిగివుండి అనుభవిస్తున్న వారి పేరు రికార్డులో నమోదు కాకపోవడం ఆ స్థానంలో మరొకరి పేరు ప్రాయబడటం మూలాన రైతులు తమకున్న హక్కులను కోల్పోవడమే గాకుండా అనేక తగాదాలు సంభవించడం క్రిమినల్ కేసుల్లో కూడా ఇరుక్కొని పోవడం సంభవించింది.

రెవిన్యూబోర్డు నూతన గస్తీ

రైతులకు గ్రామాలలో భూ సంబంధమైన ఇలాంటి చిక్కులు కలుగుతున్నట్లుగా రైతు ప్రతినిధులద్వారా, శాసన సభ్యులద్వారా పదేపదే ప్రభుత్వ దృష్టికి తేబడిన పరిణామం ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించి రెవెన్యూబోర్డు కార్యాలయం ద్వారా నెం. పి.పి.1/1821/68 ది 5-8-1968 తేదీతో ఒక నూతన సర్క్యులర్‌ను జారీ చేసింది. దాని ఉద్దేశం: "1358 ఫసలీ భూవ్యవస్థీకరణములోని హక్కుల రికార్డు - హక్కుల రికార్డుల నియమావళి 1956 హక్కుల రికార్డును అధునికము చేయుట, మార్పులు - సూచనలు జారీచేయబడినవి"

ఈ సర్క్యులర్ ఉద్దేశ్యం ప్రకారంగా 1953-54 సంవత్సరంలో రైతుల హక్కులను ధృవీకరిస్తూ ప్రాయబడిన "కాసరా పహాణి"లో రైతులకు కలిగించిన హక్కులను ధృవీకరిస్తూ ఆనాడు కలిగిన అవకతవకలను తిరిగి సరిచేస్తూ సమగ్రమైన రికార్డు తయారు చేయడమే దాని ఉద్దేశ్యమైవుంది. దానిలోని ముఖ్యాంశాలు ఇలావున్నవి.

"1956 సంవత్సరపు హక్కుల రికార్డులోని నియమావళి 3 వ నియమము పహాణి పత్రికలోని కాలం (దరుస సంఖ్య) 1 నుంచి 10 వరకు హక్కుల రికార్డుగా నిశ్చయించబడినది. మరియు 6 వ నిబంధన ప్రకారంగా ప్రతి గ్రామకరణము ఏవైనా హక్కులు వంశపారంపర్యము ద్వారా ఆర్జించబడినట్టియా అనంతరజీవితం ద్వారా, కొనుగోలు ద్వారా, తాకట్టు లేక దానము ద్వారా ఆర్జించబడినట్టియా లేక భుక్తదారుగా నిర్వహించునట్టి, తనఖా చేర. స్వంతదారుగా లేక భూస్వామిగా కలిగిన హక్కులను మార్పుల రిజిష్టరులో నమోదు చేయవలెను. మరియు ఎవైనా హక్కులు సంక్రమించినట్టు నమ్మబడు తగిన కారణము లున్నచో అతను రిపోర్టు చేయబడనప్పటికీ మార్పుల రిజిష్టరులో గ్రామ కరణంచే నమోదు చేయుటకు ఏర్పాటు చేయబడినది"……

అంతేగాక ఆ సర్క్యులరులో రెవిన్యూబోర్డు అంగీకరించిన మరొక సత్యాన్ని చూస్తే గ్రామాలలో పట్వారీల రికార్డు తయారుచేయడంలో ఎంత అక్రమ పద్ధతు అవలంబించారో మనకు బోధపడుతుంది. దీనికి సంబంధించిన అంశం సర్క్యులర్‌లో ఇలా చెప్పబడింది.

"గమనించవలసిన దేమనగా ఎవరికి వంశ పారంపర్యముగా హక్కులు సంక్రమించినవో వారు కౌలుదారు మరియు వ్యవసాయ భూములవట్టము 1950 లోని 47 నియమము ప్రకారం అనుమతి పొందనవసరం లేదు. అందుచేత మార్పిడిద్వారా గ్రామ రికార్డులో హక్కులను నమోదు పరచుట పట్టబద్ధమైన అటుంకములు లేవు. అనేక మంది వ్యక్తులు వంశపారంపర్యంగా అనంతర జీవిత్వముద్వారా, లేక వారసత్వము ద్వారా, వంపిణీలద్వారా హక్కులను ఆర్జించి నప్పటికి 1955 నుండి వారి పేర్లను మార్పిడి ద్వారా గ్రామ రికార్డులో నమోదు చేయబడ లేదన్న విషయము రెవిన్యూ బోర్డు దృష్టికి తీసుకొని రాబడినది. కొన్ని స్వల్ప కేసులలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూములు కౌలు దారీ చట్టములోని, 47. వ నియమముక్రింద

శ్రీ
రేగళ్ల చెన్నారెడ్డి
కార్యదర్శి
ఖమ్మంజిల్లా రైతుసంఘం.

పర్మిషన్ తీసుకోబడి చట్ట సమ్మతంగా అమ్మకములు రిజిష్టరు చేయబడినప్పటికీ అట్టి మార్పులు అమలు పెట్టబడలేదు."

రైతులకు సంక్రమించినఇలాంటి హక్కులను గురించి ప్రతి గ్రామ పట్వారీ విధిగా మూడు రోజులపాటు గ్రామాలలో దండోరా ద్వారా తెలియ పరుస్తూ వారి వారి రికార్డులను తయారుచేసి ఆక్షేపణలు తెలుపుకొనుటకై 15 రోజులు గడువులో నోటీసు జారీ చేసిన తరువాత గ్రామ పట్వారీలు 16-8-68 నుంచి ది 15-9-68 వరకు యీ పని అంతా పూర్తి చేసి, రెవిన్యూ ఇనస్పెక్టరుకు పంపాలని దానిలోవుంది.

ఇన్నట గమనించవలసిన విషయమేమంటే అసలు యీ సర్క్యులర్ 5-8-68 నాడు హైదరాబాద్‌లోవున్న రెవిన్యూ బోర్డునుంచి వెలువడి తహసీల్దారు ఆఫీసులకు చేరి దాన్ని తెలుగులో తర్జుమాచేసి అచ్చు వేయించి గ్రామాలకు అవి చేరేవరకే ఆగస్టు 15 దాటిపోయింది. ఇలా గడువు మీరిన సర్క్యులర్ రావటంవల్ల పట్వారీల రొట్టి విరిగి నేతిలోపడ్డట్టయింది. ఎవరో కొందరు నిజాయితీలేగిన పట్వారీలు తప్ప అనేక మంది గ్రామకరణాలు రైతులు చెప్పకొనే మాటలు పోయిందని మాచేతిలో ఏమీలేదని సాకుచెపుతూ రైతులవద్ద వందలాదిగా డబ్బు గుంజుతున్నట్లుగా అనేక ఫిర్యాదులు వస్తున్నవి.

అంతేగాక పట్వారీలు ప్రభుత్వం చెయ్యమన్న పని ఒకటైతే వారు మరొకటి చెపుతూ భూములు కొన్న వారందరికి రిజిష్టరుఖర్చులు లేకుండా పట్టాలు అమలు చేయిస్తామనీ, కౌలుదారులంతా భూస్వాములకు నష్టపరిహారం చెల్లిండనవసరం లేకుండానే పట్టా సర్టిఫికెట్టు ఇప్పిస్తామని, బంజరులు సాగుదార్లందరకు పట్టాలు అమలు చేస్తామని రైతులకు ఆశగొల్పి వేలరూపాయలు గిడిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నవి. ఇలా రైతులవద్ద గ్రామపట్వారీలు వందలకు వందలే లంచాలు అడుగుతూ వేధిస్తున్నట్లుగా చైతన్యవంతమైన ఖమ్మం తాలూకా రైతాంగాన్నే ఇలాంటి ఇక్కట్లు పాల్జేస్తున్న పట్వారీలు బూర్గుంపాడు, కొత్తగూడెం తాలూకాలలో నివసిస్తున్న గిరిజన మొదలైన వెనుకబడిన రైతాంగం పరిస్థితి చెప్పనలవిగాకుండా వుంటుందనుటలో సందేహంలేదు.

ప్రజల అమాయకత్వాన్ని పురస్కరించుకొని యీ అవకాశాన్ని వారికి పేడివందు లాగా చూపించి గ్రామాధికార్ల నుంచి మొదలుకొని తహశీల్దారు వరకు వివరీతమైన లంచాలు కాజేయడానికి దోహద మేర్పడింది.

గ్రామాధికారి తరువాత రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, ప్రతి గ్రామానికివెళ్ళి తనిఖీ చేయాలి. ఆ సందర్భంలో ఏ మయినా ఆక్షేపణలు వుంటే వాటన్నింటినీ సమోదు చేసి తహశీల్దారుకు అందజేస్తాడు.

ఆ తరువాత తాలూకాలోని రెవిన్యూ సర్కిళ్ళను విభజించి తహశీల్దారు, మరియు డిప్యూటీ తహసీల్దారు ఆయా కేంద్రములలో ముందుగా రైతులకు తెలియపర్చి విచారణ జరిపిన పిదప జమాబందీకి నివేదిస్తారు. ఆ తరువాత 1968-69 జమాబందీలో నమోదుచేయబడి జిల్లాకలెక్టరుచేత ఏకీకృతమైన స్టేట్‌మెంటు తయారుచేయబడి 1969 జనవరి 15 వ తేదీ వరకు రెవిన్యూబోర్డుకు పంపించాలని ఆ సర్క్యులరులో పొందుపర్చబడివుంది.

ఈసర్క్యులరులో జారీచేయబడిన సూచనలను కట్టుదిట్టముగా సకాలంలో పూర్తి చేయుటకై రెవిన్యూ డివిజన్ ఆఫీసర్లు, మరియు జిల్లా రెవిన్యూ ఆఫీసర్లు విస్తృత పర్యటనలు జరుపాలని రెవిన్యూబోర్డు ఆదేశించింది.

దీనితోపాటుగా ప్రతి తాలూకా తహశీల్దార్లు గ్రామ పట్వారీలందరికీ మరొక "మెమో" ద్వారా తెలియపరుస్తూ "ఇందుకు భిన్నంగా ప్రవర్తించిన పట్వారీపైన కఠినవర్యతైకొనబడును" అని గట్టి హెచ్చరిక మాత్రం చేశారు.

అయినా లంచాలలో భాగస్వాములవుతున్న తహశీల్దారుల్లు పట్వారీలపైన అలాంటి చర్యతీసుకుంటారనడం అనుమానాస్పదమే. పట్వారీపైన ఇలాంటి లంచగొండి కేసు ఇప్పటికే ఖమ్మం తాలూకా దానవాయిగూడెం గ్రామానికి చెందిన కేసొకటి తహశీల్దారు వద్ద దాఖలైనట్టుగా తెలుస్తున్నది. యీ కేసుపైన చర్య తీసుకోవడంలోనే తహశీల్దారు తనిఖీ యీ చర్యకుపయోగపడేగాక మిగతా గ్రామాల రైతాంగానికి కొంత మేలు చేకూరేందుకు దోహదపడుతుంది.

రెవిన్యూ అధికార్లకు విజ్ఞప్తి

రెవిన్యూబోర్డు నిర్దేశించిన ప్రకారంగా ఇప్పటికి గ్రామాలలో నూటికి 30 వంతులైనా యీ పని జరిగినట్లుగాలేదు. సర్క్యులర్‌లో వున్న గడువు పోయిందనే సాకుతో గ్రామాధికార్లు అమాయక రైతాంగం వద్ద లేనిపోని ఆశలుగొల్పుతూ వందల రూపాయలు కాజేస్తున్నారు. ఇలా జరిగితే యీ పని యావత్తూ రెండు సంవత్సరాలైనప్పటికీ పూర్తవుతుందనే నమ్మకం లేదు. కాబట్టి రెవిన్యూ అధికార్లు కలుగుజేసుకొని ఇలాంటి లంచగొండి పట్వారీలపైన తక్షణం చర్య తీసుకుంటూ ఇప్పటికే గ్రామాలలో మిగిలిపోయిన రైతాంగంనుంచి సమాచారాన్ని సేకరించి కట్టుదిట్టంగా యీపని అమలుపర్చేందుకు గ్రామాధికార్లకు హెచ్చరిక చేస్తూ అధికార్లు విస్తృత పర్యటనల ద్వారా రైతాంగం హక్కులను ధృవపర్చవలసిందిగా విజ్ఞప్తిగావిస్తున్నాను.

రైతులకు సూచన

ఇదంతా రైతుల హక్కులు ధృవపర్చడానికి మాత్రమే ఉద్దేశింపబడింది. కాని, పట్టాలుఅవుతవని, రిజిష్టరుచేయించనవసరం లేకుండా దానికయ్యే ఖర్చులో సగం వంతు అయినా మాకిస్తే చాలని ఏవేవో మోసపు మాటలుచెప్పి, డబ్బుకాజేసే గ్రామ కరణాల మాటలకు రైతులెవ్వరూ మోసపోరాదని అలాంటి మోసపు మాటలుచెప్పి లంచాలు కాజేస్తున్న గ్రామాధికార్ల చట్టవ్యతిరేక చర్యలను ఎప్పటి కప్పుడు రెవిన్యూ అధికార్ల దృష్టికి తేవాలని రైతు సోదరులకు మనవిచేస్తున్నాను.

ఇప్పటివరకు తమ హక్కులను నిరూపణ చేసుకొనకుండావున్న రైతులంతా పట్వారీలు అనని చేయడానికి నిర్ధారిస్తే రెవిన్యూ ఇనస్పెక్టర్లకుగాని, తహశీల్దారు దృష్టికి గాని తేవలసిందిగా విజ్ఞప్తి గావిస్తున్నాను.

కార్యకర్తలకు హెచ్చరిక

ప్రతి గ్రామానికి సంబంధించిన అనేక వేల రైతాంగం హక్కులకు సంబంధించిన విషయమిది. రైతు సంఘ కార్యకర్తలంతా కదిలి దీన్ని తక్షణ కార్యక్రమంగా చేపట్టి రైతులకు తోడ్పడి వారి హక్కులను పరిరక్షించుట ద్వారా లంచగొండి విధానాన్ని అరికట్టవలసిందిగానూ రైతు సంఘకార్యకర్తలకు తగు జాగరూకత వహించవలసిందిగా కోరుతున్నాను.

పి. ఎస్. పి. ఎస్. ఎ. ఎస్. పి. విలీనం సమస్య

శ్రీరాజ్‌నారాయణ్ నిరాకరణ

హైదరాబాదు, అక్టోబరు 27

పి. ఎస్. పి. లో గానీ, మరే ఇతర రాజకీయ పార్టీలో గానీ, తమ పార్టీ విలీనమనే సమస్య లేదని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో అన్నారు.

సోషలిజంపై నమ్మకంగల పార్టీ ఎస్. ఎస్. పి. ఒక్కటేననీ, ప్రాథమిక సూత్రాల ఆధారంపై మరే ఇతర పార్టీతో రాజీపడే ప్రసక్తే తమ పార్టీకి లేదని ఆయనఅన్నారు.

తన విధినిర్వహణకు స్వతంత్రేచ్ఛ సంఘ వ్యతిరేక శక్తులకు ముడ్డుతునిస్తున్న బనారస్ హిందూ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షునిపై చర్య తీసుకోవాలని కేంద్ర విద్యా మంత్రిని కోరనని ఆయన అన్నారు.

డెహరాడూన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రజతోత్సవాలు

ఈ నెల 30 వ తేదీన

న్యూఢిల్లీ, అక్టోబరు 27

డెహరాడూన్‌లోని రక్షణ పరికరాల పుట్టత్తి ఫ్యాక్టరీ ఈ నెల 30 వ తేదీన రజతోత్సవం జరుపుకుంటుంది.

ఈ పుట్టత్తివలకు రక్షణ పరికరాల పుట్టత్తి శాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రారంభోత్సవం చేస్తారు.

1943 లో ఏర్పాటు చేయబడిన ఈ ఫ్యాక్టరీ పైజయంతి టాంకుకు, మోటార్లకు, పర్వత శ్రేణుల్లో వుపయోగించే తుపాకులకు దూరదర్శిని యంత్రాలను తయారు చేస్తుంది.

వైమానిక రంగాన్ని విద్యుద్దీకరణకు కావలసిన యంత్రాలను తయారు చేసేందుకు జెకోస్లొవేకియా సహకారంతో తయారుచేసే కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈఫ్యాక్టరీలో తయారయ్యే యంత్రాలన్నీ దేశీయ సరకులతోనే పుట్టత్తి చేయబడుతున్నాయి.

1962-63లో రు. 70 లక్షల విలువగల యంత్రాలను ఈ ఫ్యాక్టరీ తయారుచేసింది. గత సంవత్సరం యింతకన్నా రెట్టింపు పుట్టత్తి జరిగింది.

ఒరిస్సా తీరప్రాంతాల్లో భారీవర్షాలు

భువనేశ్వర్, అక్టోబరు 27

ఒరిస్సా రాష్ట్ర తీర ప్రాంతమంతా నేడు రెండవరోజుకూడా గాలితోకూడిన భారీవర్షాలు కురిశాయి.

భువనేశ్వర్ పలాసాల మధ్య చాలా చోట్ల రైల్వే మార్గాలు కొట్టుకు పోయాయి. అందువల్ల హౌరా-మద్రాసు, పూరి - హైదరాబాదు రైలుబండ్లను రద్దు చేశారు.

భువనేశ్వర్ తదితర తీర ప్రాంతాల్లో తంతి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

కాలింపాంగ్‌కు రాకపోకల పునరుద్ధరణ

సిలిగురి, అక్టోబరు 27

వరదల మూలంగా గత ఇరవై రెండు రోజులనుండి మిగతా దేశంతో రవాణా సంబంధాలకు కోల్పోయిన కాలింపాంగ్ రోడ్డు సౌకర్యం పునరుద్ధరింపబడింది.

లావా - కాలింపాంగ్ రోడ్డుపై 12 మైళ్ళ పొడవునావిరిగి పడివున్న 72 కొండచరియలను తొలగించిన తరువాత రాకపోకలు గత సాయంత్రంనుండి ప్రారంభమైనాయి.

రహదారులపై చర్చకు సదస్సు

న్యూఢిల్లీ, అక్టోబరు. 27

మన దేశంలో రోడ్లు, వంతెనల నిర్మాణ పద్ధతులను చర్చించే నిమిత్తం బొంబాయిలో 5 రోజులపాటు జాతీయసదస్సు జరుగుతోంది. ఇది ఈ నెల 29 నుండి ప్రారంభమౌతుంది.

"ఏనుగ" గుర్తుకు ఎన్నికల కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

పశ్చిమ బెంగాల్ ఎన్నికలకుగాను "ఏనుగ" గుర్తును అనుమతించినట్టు ఎన్నికల కమిషన్ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది.

రిపబ్లికన్ పార్టీ ఈ గుర్తుపై పోటీ చేసేందుకు ఈ సౌకర్యం కల్పించబడింది.

నరసింహారెడ్డి పర్కాల సమితి ఉపాధ్యక్షులుగా ఎన్నిక

పర్కాల, అక్టోబరు 28

వరంగల్ జిల్లా పర్కాల పంచాయతీ సమితి ఉపాధ్యక్షులుగా తాలూకా వ్యవసాయ కూలీసంఘ అధ్యక్షులు శ్రీ కె. నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అక్టోబరు 25 వ తారీఖున జరిగిన సమావేశంలో వారు ఎన్నికైనారు.

విజయనగరం ఇ. ఎస్. ఐ. డాక్టర్ల అక్రమ ప్రవర్తన

తగు చర్యలు తీసుకోవాలని కార్మిక నాయకుని ప్రకటన

విజయనగరం, అక్టోబరు 28

విజయనగరం ఇ. యస్. ఐ. డాక్టర్ల కార్మిక వ్యతిరేక వైఖరి గురించి ఆస్పత్రిలో జరుగుతున్న కుంభకోణం గురించి తక్షణం విచారించి తగు చర్యలు తీసుకోనిదే కార్మికులు ఆ స్కీముసుండి తప్పుకోవడం తథ్యమని, స్థానిక అల్యూమినియం పనివారల సంఘం, పై అధికారులకు తీర్మానాలు చేసి పంపినట్లు కార్యదర్శి శ్రీ మొకరా అప్పారావు ప్రకటిస్తున్నారు.

విజయనగరంలో ఇ.యస్.ఐ.డి స్పెన్సరీ డాక్టర్లు శ్రీ తవిటయ్య శెట్టి డా॥, కళావతి రోగులయెడల నిర్లక్ష్యంలోను, బాధ్యతా రహితంగానూవ్యవహరిస్తున్నారనీ. లంచంఇచ్చిన వారికి ఇంజక్షన్లు మందులు ఇస్తున్నారనీ లేనివారికి రంగునీళ్ళు మాత్రమేయిస్తూ నెలల తరబడి జబ్బులున్నయంచేయక కార్మికులు బాధపడునటువంటి ఘటనలు అనేకం వున్నవి.

ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, అక్కడి వైద్యసౌకర్యం ఎంతవక్కగా జరుగుతున్నదో "జగిమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల."

ఈ డాక్టర్లవలన కార్మికులు అనుభవిస్తున్న యిబ్బందులనుగూర్చి ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిపోర్టు ఇ. యస్. ఐ. హైదరాబాద్‌వారు 23-6-68 వ తేదీన విజయనగరం వచ్చిన సందర్భంలో కొంతమంది కార్మికులతో యూనియన్ కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు ప్రాతమూలకంగా మెమొరాండం అందచేయడం జరిగింది.

దానికి వారు సమాధానం చెపుతూ యీ డిస్పెన్సరీలు కేవలం కార్మికులకోసం మాత్రమే ప్రభుత్వమువారు పెట్టినారని. ఇందులో మందులు ఇతరులకు వాడకూడదని ఆ డాక్టర్లు స్వంతవైద్యం చేయనవసరం లేకుండా ప్రభుత్వంవారు కొంత డబ్బును అదనంగా యిస్తున్నారని ఆ విధంగా చేసిన వారిపైన తగు తీసుకోబడుతుందని అన్నారు

పై అధికారులతో రిపోర్టుచేసినారనే కక్షతో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తు కార్మికులకు సరియైన మందులు ఇవ్వకుండా మందులేదని కొనితెచ్చుకోవలసినది గాను, లేనియెడల వేరే ఆసుపత్రులకు పొమ్మనిచీటీలు వ్రాసిఇవ్వడం పరిపాటి అయినది.

ఇది ఏమి న్యాయమండీ? ఇతరులకు మందుయిస్తూ మాకుమందు లేదని అంటున్నారు. అని అడిగిన వారిని "ఇది విశాలాంధ్రరూల్సు తెలుసా" అంటూ హేళన చేస్తున్నారు.

గతంలో ఈ విషయాన్ని విశాలాంధ్రలో వేసినందులకుగాను యిలా అంటున్నారు.

శెలవులు ఇవ్వడంలో కూడా ఎన్నో అక్రమాలు జరుగుతున్నవి. తనకు ఇష్టులైన (ముడుపులు చెల్లించినవారు) వారికి ఎన్ని రోజులైనా జబ్బు లేకపోయినా శెలవులు ఇస్తూ, ముడుపులు ఇవ్వనివారికి శెలవులు ఇవ్వకపోవడం, సరియైన మందులు ఇవ్వకపోవడం, అనేక నెలలు జబ్బులు తగ్గకపోవడం జరుగుతూ వున్నది.

పై కారణాల వలన అల్యూమినియం పనివారల సంఘంవారు 23-6-68 వ తేదీన ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిపోర్టు హైదరాబాద్‌వారికి, 26-6-68వ తేదీన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ ఇ. యస్. ఐ వారికి, 9-9-68 తేదీన రీజనల్ డైరెక్టర్ ఆఫ్ ఇ.యస్.ఐ. హైదరాబాద్‌వారికి రిజిస్టర్ పోస్టులో మెమోరాండాలు పంపుతూ సకాలంలో పై సమస్యలను పరిష్కరించనియెడల ఈ స్కీము నుండి కార్మికులు తొలగిపోవలసి వస్తుందనికూడా యూనియన్ చేసిన తీర్మానం నకలుకూడా పంపడం జరిగింది.

అయినా ఇంతవరకు ఏవిధమైనటువంటి దర్యాప్తుగాని జరిపినట్టులేదని అందువలన డాక్టర్లు ఇన్డలూకూడా రోగులను అనేక ఇబ్బందులకు పెడుతున్నారు.

డాక్టరుపై సవ్యంగా పనిచేయించాలనిలేనియెడల కార్మికులు ఈస్కీముసుండి తొలగిపోతున్నారని ఈ స్కీముద్వారా చెల్లించవలసిన డబ్బును కార్మికులు చెల్లించరని వారివద్దనుండి వసూలు చేయవద్దనికూడా ఆ యూనియన్లు తీర్మానాలుచేసి యజమానులకు, అధికారులకు, మంత్రులకు నోటీసులు పంపించడమైనదని అల్యూమినియం పనివారలసంఘం కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు ఒక ప్రకటన చేస్తున్నారు.

విశాఖలో ఎస్. జి. ఓల నిరశన

విశాఖపట్నం అక్టోబరు 26

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపట్ల అనుసరిస్తున్న రిట్రెంచ్‌మెంటు, వసూధీంపు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూనూ, ధరలను అదుపులోపెట్టవలసిందిగాడిమాండ్ చేస్తూనూ, రాష్ట్ర వ్యాపితంగా ఎస్.జి.వోలు నాగిస్తున్న ఆందోళనోద్యమంలో భాగంగా ఇక్కడ విశాఖపట్నం ఎస్.జి.వో. హోమ్ ఆవరణలో నిన్నా, నేడూ, దశాలవారీగా ఉద్యోగులు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ముగ్గురు మహిళలతో సహా ఇరవై ముగ్గురు నిన్నటి నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎం. గున్నేశ్వరి, ఎ. సులోచన, వి. రమణమ్మ, జిల్లా ఎస్. జి. వో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారావు, జిల్లా సంఘ సహాయకార్యదర్శి శ్రీ కె.కుమారస్వామి అనకాపల్లి తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ నైనెతుల్లా, జిల్లా సంఘ కోశాధికారి శ్రీ డి. వి. నరసింహారావు, శ్రీయుతులు వి. శ్రీరామమూర్తి, ఎం. ఎస్. ఎస్, ఎ. పాత్రుడు, జి సత్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, పి. లక్ష్మణరావు, ఎస్. జ్ఞానోదయం, ఎస్ ప్రసాదరావు, బి. పి శ్వేశ్వరరావు, టి. వలపతిరావు, కె. సుందరశివరావు, కె. రాఘవరావు, పి. రామారావు, టి. ముకుందరావు, హెచ్. ఫీమేశ్వరరావు, ఎస్. నరసింగరావు, ఎస్ టి. పి. ఎస్. ఆచార్యులు నిన్న ఒకరోజు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

మొన్నటిరోజున నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నవారిలో జిల్లా ఎస్.జి.వో. సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. శ్రీనివాసరావు, జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ డి. సిహెచ్. తిరుపతిరాజు, జిల్లాసంఘ సహాయ కార్యదర్శులు శ్రీ ఎస్.ప్రసాదరావు, శ్రీ సి.హెచ్. బ్రహ్మానందేశ్వరరావు, శ్రీ ఎ. సత్యనారాయణ, నర్సీపట్నం తాలూకా సంఘ ప్రతినిధి ఎస్. మహబూబ్, జిల్లాసంఘ సహాయ అధ్యక్షులు శ్రీ డి నాగరాజు, శ్రీయుతులు అబ్దుల్ వాహబ్, పి. శ్రీరాములు, వి. పి. సుబ్బారావు, ఎ. సోమేశ్వరరావు, వి. వి ఎల్. ఎస్. శర్మ, వి. ఎస్. రామదాస్, ఆర్. వి. కృష్ణమూర్తి, వి. విశ్వనాథం ఉన్నారు.

ఎస్. జి. వో సంఘనాయకుల, కార్యకర్తల నిరాహారదీక్ష పట్టణప్రజలలో సంచలనాన్ని కల్గించింది. వివిధ కార్మికసంఘాల ఉద్యోగుల సంఘాల నాయకులు, నిరాహార వ్రతులను పరామర్శించి వెళ్ళారు.

మొన్న ఉదయం నిరాహారదీక్ష విరమించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ పి. రామారావు ప్రారంభోత్సవం చేశారు,

కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ కోడుమంగంటి గోవిందరావు, శాసన మండలి సభ్యులు శ్రీ గుడివాడ అప్పలస్వామి, విశాఖ మునిసిపాలిటీ వైస్‌ఛైర్మన్, శ్రీ అల్వార్‌దాస్ నిరాహార వ్రతులను పరామర్శించారు.

కాంగ్రెస్ శాసనమండలి సభ్యుడు శ్రీ గుడివాడ అప్పలస్వామి ముఖ్య మంత్రికి టెలిగ్రామ్ పంపుతూ శ్రీప్రపరిస్థితులు ఏర్పడక ముందే ఎస్. జి. వోల కోర్కెలను వెంటనే అంగీకరించ వలసిందిగా కోరారు. (వి.వి.)

నిరర్థకమైన లేబరు ఆఫీసర్లు

ఖమ్మం జిల్లాలో కార్మిక చట్టాలు అమలు జరుగని పరిస్థితి

ఖమ్మం, అక్టోబరు 28

ఖమ్మంజిల్లాలో కార్మిక చట్టాలు అమలు జరుగుతున్నా తిరుచూస్తే లేబరు డిపార్టుమెంటు నిరర్థకమనీ, కార్మికుల కేమాత్రం ఉపయోగ పడటం లేదని స్థానికి లేబరు ఆఫీసర్ల ప్రవర్తనపట్ల బోధపడుతున్నది.

షాప్సు యాక్టు ప్రకారంగా గుమాస్తాలకు రావలసిన శెలవులుగాని. పని గంటల నిబంధనలుగాని ఇన్నట ఏమాత్రం పాటింపబడటంలేదు. చట్టబద్ధంగా పనిచేస్తానన్న గుమాస్తాను యజమాని విచక్షణ్యంగా పని నుంచి మాన్పిస్తే ఆ గుమాస్తాకు చట్టసమ్మతమైన హక్కులు కలిగించడంలో లేబరు ఇనస్పెక్టరు అశక్తత ప్రదర్శిస్తున్నందున అన్యాయానికి గురైన వారికి ఏమాత్రం న్యాయం కలుగని ఫలితంగా అనేకమంది యజమానులకోపాగ్నికి గురై జీవనభృతివిస్తున్న ఘటనలనేకం వున్నవి.

అలాగే హోటల్ కార్మికుల పరిస్థితులు మరీ అధ్వాన్నంగా వున్నవి. లేబర్ యాక్టు ప్రకారంగా ప్రతి హోటలులో పనివారలకు సంబంధించిన రిజిష్టరుగాని, పని గంటల వివరాలుగాని. కార్మికుడు పనిలో ప్రవేశించిన తేదీలుగాని ఏమీ వుండని ఫలితంగా కొంత కాలానికి ఆ కార్మికుణ్ణి యజమాని అక్రమంగా తొలగించి గెంటివేయబడిన సందర్భంలో కార్మికునికి చట్టసమ్మతంగా రావాల్సిన హక్కులను పొందలేకపోతున్నాడు

ఉదాహరణకు ఒక హోటలులో అరు మాసములపైగా పని చేసిన కార్మికుడిని యజమాని అక్రమంగా తొలగిస్తే కార్మికునికి చట్టప్రకారంగా రావలసిన గ్రాట్యూయిటీగాని, శెలవులుగాని రావాల్సి వుంటుంది కాని యజమాని ఆ కార్మికునిపేరు రిజిష్టరులో నమోదుచేయని ఫలితంగా కార్మికుడు తన హక్కులను కోల్పోతున్నాడు. ఇలాంటి కేసులు ఇటీవల ఖమ్మంపట్టణంలో అనేకంగా జరుగుతూ వున్నవి దీనంతటికి ప్రధానమైన కారణం స్థానిక లేబరు ఇనస్పెక్టరు తన విధిని సక్రమంగా నెరవేర్చక పోవడమే. ఇలాంటి అనర్థకాలు సంభవిస్తున్న వనుటలో సందేహంలేదు.

ప్రతి నిత్యం ఏదో ఒక వివాదం ఏర్పడుతుంటే కార్మిక శాఖలో వుండే లేబరు ఇనస్పెక్టర్లు నెలలో తరబడే శెలవులు పెట్టి కేంద్రంలో వుండకపో

విశాలాంధ్ర

1968, అక్టోబరు 29 మంగళవారం

భారతజాతి సమైక్యతకు అడ్డుపడుతున్న దుష్టశక్తులు

ప్రధాని ఇందిరాగాంధి అధ్యక్షతను జాతీయ సమైక్యతా కౌన్సిల్ సమావేశమయింది. జనసంఘం మినహా అన్ని పార్టీల ప్రతినిధులు, యితర ప్రముఖులు హాజరై కొన్ని ముఖ్య సూచనలు చేశారు.

1. మన లక్ష్యం "హిందూరాష్ట్రం" కావటం, భారత దేశంలోని అన్ని జాతుల, మతాల ప్రజలతోకూడిన సమగ్రమైన జాతీయత - ఇండియన్ నేషన్‌హుడ్ - మన గమ్యమని శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

2. మత విద్వేషాలతోపాటు కుల దురభిమానాన్ని రెచ్చగొట్టడంకూడ కమ్యూనల్ నేరాలుగా పరిగణించాలన్నారు. హరిజనులు వగైరా పీడిత తెగలపై సాంఘిక దౌర్జన్యం, కర్రపెత్తనం చెలాయించడం నేరమన్నారు.

3. జాతీయ సమైక్యతకు వేరు పురుగులుగా తయారైన పైధోరణులను అరికట్టేందుకు రాష్ట్రాలలోకూడ సమైక్యతాకమిటీలను ఏర్పరచాలని ఢిల్లీ సమావేశం నిర్ణయించింది.

పై సూచనలన్నీ మంచివిగానే కనిపిస్తాయి. స్వాతంత్ర్యోద్యమానికి రూపురేఖలు దిద్దిన గాంధీజీ గతంలో ఉద్ఘాటించిన సూత్రాలే! ఐతే గాంధీజీ అనుచరులమని చెప్పుకునే కాంగ్రెసు నాయకులే ఇరవై యేళ్లుగా ప్రభుత్వాధికారంలో వుంటున్నారు. ఐనప్పటికీ గాంధీజీ ఉల్లేఖించిన పై సూత్రాలు ఎందుకు అమలు జరుగలేదు? అనే ప్రశ్నకు ప్రభుత్వాధినేతలు సమాధానం చెప్పుకోవలసి వుంటుంది.

ఉదాహరణకు కేంద్ర హోంమంత్రిగా వుంటున్న శ్రీ చావన్ మహారాష్ట్రలో 'శివసేన'లాంటి దుష్టశక్తులు తలెత్తినపుడు పరోక్షంగా ప్రోత్సహించారు. రాష్ట్రేతరులనే సాకుతో దాక్షిణాత్యులపై చిత్రహింసలు జరుపుతుంటే కాంగ్రెసు ప్రభుత్వం పల్లెత్తు మాటనలేదు. కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి శివసేన అగడాలు దోహదం చేస్తాయనే స్వార్థబుద్ధితో వ్యవహరించింది. కేంద్ర హోంమంత్రి రాష్ట్రంలో ఆయన ప్రోత్సాహంతో శివసేన దుండగాలు సాగుతుంటే భారతదేశ సమగ్రతాదృష్టి, జాతీయ సమైక్యతా భావం ఎలా పెంపొందుతుంది?

అలాగే భూస్వామ్య వర్గాలకు చెందిన కాంగ్రెసు మంత్రులు తమ రాష్ట్రాలలో, స్వంత గ్రామాలలో హరిజనులు వగైరా పీడిత వర్గాలపై జరుగుతున్న సాంఘిక దురన్యాయాలను అపుజేసేందుకు కించిత్తుకూడ ప్రయత్నించడంలేదు. అంతేకాదు, హరిజనులు దొంగతనాలు వగైరా నేరాలు చేస్తుంటారనీ, దండించినా తప్పులేదనీ బాహాటంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి చెప్పారంటే భూస్వాముల కర్రపెత్తనం నగ్నరూపం అర్థమవుతుంది.

భారతదేశంలో మెజారిటీ హిందువులు కాబట్టి మన రాజ్యాంగం ధ్యేయం "హిందూ రాష్ట్రం"గా వుండాలని, తదనుగుణంగా సవరించాలనీ బాహాటంగా వాదించే సంస్థలు, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవకసంఘం, జనసంఘం వున్నాయి. జనసంఘ ప్రతినిధి ఢిల్లీ సమావేశానికి హాజరు కాలేదన్న సంగతిని గుర్తించితే, జాతీయ సమైక్యతా కౌన్సిల్ నిర్ణయాలు తమను బంధించవనే వుద్దేశ్యం వ్యక్తమవుతుంది.

ప్రజా శ్రేయస్సుకు, నిజమైన జాతీయ సమైక్యతకు అడ్డుగా వున్న శక్తులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని ఇంతవరకు ఎలాంటి చర్యతీసుకోలేదు. పైగా వాటిని ప్రోత్సహించిన వుదాహరణలు ఎన్నో వున్నాయి.

అంతేకాదు, క్రిందటి జా. స. కౌన్సిల్ సమావేశం కమ్యూనల్ విషప్రచారాన్ని ప్రోత్సహించే పత్రికలపై చర్యతీసుకోవాలని నిర్ణయించింది. పేట్రియాట్, ఆంధ్రజ్యోతిలాంటి కమ్యూనలిజాన్ని నిరశించే పత్రికలను కమ్యూనల్ పత్రికల లిస్టులో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం చేర్చింది. అపఖ్యాతిపాలయ్యాక ఆ చర్యనువుపసంహరించుకున్నప్పటికీ కాంగ్రెసు మంత్రుల చేతుల్లో జాతీయ సమైక్యతకు భద్రతలేదని ఆ ఘటన నిరూపించుతుంది.

కాబట్టి రాష్ట్రాలలో జాతీయ సమైక్యతా పానెల్స్‌ను నియమించే బాధ్యతను కాంగ్రెసు ప్రభుత్వాలకు వదలరాదు. అన్ని లౌకిక రాజకీయ పార్టీలకు, ప్రముఖులైన ప్రజాసేవకులకు వాటిలో స్థానముండాలి. దేశమంతటికీ తామే ప్రతినిధులమని విర్రవీగే మనస్థత్వాన్ని కాంగ్రెస్‌మంత్రులు వదలుకోవాలి. అపుడే జాతీయ సమైక్యతను కోరే నిజాయతీపరులందరి సహకారంతో కమ్యూనల్ దుష్ట శక్తులను అరికట్టడం సాధ్యపడుతుంది.

అనంతపురంలో హరిజన విద్యార్థులకు హాస్టలు వసతి

అనంతపురం, అక్టోబరు 228

అనంతపురం కలెక్టరేటులో చదువుకుంటున్న 40 మంది హరిజనవిద్యార్థులను హాస్టలులో చేర్చుకోవాలనీ, హాస్టళ్ళలోని అదనపు బెడ్లు కు గ్రాంట్లు యివ్వాలనీ, కోరుతూ ప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ అధికారి అనంతపురం విచ్చేసిన సందర్భంగా జిల్లా హరిజన, వెనుకబడిన హాస్టళ్ళ సంఘం తరపున కార్యదర్శి శ్రీ శివశంకర్, సహాయ కార్యదర్శి శ్రీ టి. నల్లప్ప, కార్యవర్గసభ్యులు శ్రీ ఆర్. హనుమంతప్ప అక్టోబరు 16 న మెమోరాండం సమర్పించారు.

హాస్టల్ సౌకర్యంలేని హరిజన విద్యార్థులను చేర్చుకోవలసిందిగా చేర్చేటు అధికారి జిల్లా అధికారిని ఆదేశించాలి. హాస్టళ్ళలోని అదనపు విద్యార్థులకు గ్రాంట్లు యిస్తామని కూడా హామీ యిచ్చారు.

బాన్ గూఢచారిశాఖాధిపతి ఆత్మహత్య

జెకోస్లావేకియా తిరుగుబాటు వైఫల్యం కారణంగా

పశ్చిమ జర్మనీగూఢచారిశాఖ డిప్యూటీ చీఫ్‌లెఫ్టినెంటు జనరల్ హార్స్ట్ వెంట్‌లాంట్ ఆత్మహత్య చేసుకున్నట్లు ఆశ్చర్యకరమైన వార్త ఒకటి వచ్చింది.

హార్స్ట్‌వెంట్‌లాంట్ మ్యూనిచ్‌వద్ద పుల్లాచ్‌లోని తన ప్రధాన కార్యాలయంలోపల తాళం పెట్టుకుని అక్టోబరు 9 న ఎవరికీ తెలియకుండా పిస్తోలుతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

అయితే బాన్‌లోని అధికారులు ఈవార్తను విభ్రాంతిచెంది, వెంటలాండ్ మరణవార్తను 24 గంటలయి ఆలస్యంగా బయటి ప్రపంచానికి తెలిపారు. లెఫ్టినెంట్ జనరల్ వెంట్‌లాంట్ కూల్చోదానికి వీలుగాని ఒక వ్యాధితో బాధపడుతున్నట్లు పశ్చిమజర్మనీ వర్తమాన కథనం. ఆత్మహత్య కేసును రిజిస్టరుచేసే నిమిత్తం మ్యూనిచ్ పోలీసులకు వెంట్‌లాంట్ భౌతికకాయాన్ని స్వాధీన పరచు లేదుకూడా.

ఏదోసామాన్య కారణంతోటి యీ ఆత్మహత్య చేసుకునివుంటే, బాన్ ప్రభుత్వాధికారులు యింతభయపడి పోవడం, దాన్ని రహస్యంగా అట్టేపుచేందుకు యింతగా తాపత్రయపడడం ఎందుకు? ఈ ప్రబుద్ధుడే నాజీగూఢచారిశాఖకు ప్రత్యేకశిక్షణ యిచ్చేందుకు, ఆర్థిక వ్యవహారాలు చూసేందుకు బాధ్యుడు.

కొద్ది మాసాలక్రితం తూర్పుయూరపు దేశాలలో చొచ్చురుపోయి తిరుగుబాట్లు లెచ్చేందుకు యీ ప్రబుద్ధుడికి ప్రత్యేక బాధ్యత వప్పగించబడింది.

జెకోస్లావేకియాలో ముందుగానే కీలకమైన ప్రాంతాలను ఆక్రమించి. గూఢచారి వ్యవస్థలు కొనసాగించేందుకు పశ్చిమ జర్మనీ గూఢచారి శాఖకు ప్రత్యేక బాధ్యతవప్పగింపబడింది.

మ్యూనిచ్‌లోని ఒక పెద్ద భవనంలో "ఓబర్‌మెయర్" అనే మారు పేరుతో వెంట్‌లాంట్ వుండేవాడు, ఇతగాడికి బాన్ వద్దకూడామరో పెద్దభవనంపుంది.పుల్లాచ్ వద్ద ఇతగాడి ప్రధాన రహస్యకార్యాలయం వుంది. ఈ అధికారిక్రింద అధిక సంఖ్యలో సిబ్బంది.

రహస్య టెలిఫోన్‌లైన్లు, హెలికాప్టర్ స్క్వాడ్రన్లు, విమానాలు, మోటారుకార్లు విపరీతంగా వున్నాయి. పశ్చిమజర్మన్ ఛాన్సలర్ కీసింగర్‌లో తరచుగా యీ ప్రబుద్ధుడు రహస్య మంతనాలు జరుపుతూండేవాడు.

తన కార్యకలాపాలకు జెకోస్లావేకియాను ప్రధాన స్థావరంగా నిర్ణయించుకున్నారు. పశ్చిమజర్మనీ గూఢచారిశాఖ మనుష్యులు అక్కడి కీలక స్థానాలను పట్టుకోవలసివుంది.

ఇతగాడి క్రింద పనిచేసే వారిలో అధిక సంఖ్యాకులు హిట్లరు గూఢచారిశాఖలో పనిచేసినవారే; జర్మన్ గూఢచారిశాఖ మాజీ ప్రధానాధికారి రీన్‌హార్డ్‌గెహ్లెన్‌కు హిట్లరు ప్రత్యేక విరుదులు యిచ్చారు. బి. యన్. డి. ప్రధానాధికారి జనరల్ గెర్హార్డ్‌వెస్సెల్ కూడా మాజీ నాజీ గూఢచారిశాఖ అధికారి.

జెకోస్లోవేకియాలో ప్రతీఘాతక విప్లవం విఫలమైనతర్వాత: పశ్చిమ జర్మనీ గూఢచారి శాఖ ఉద్యోగులు ఎదుర్కొన్న వైఫల్యాలకు, తప్పులకు, చేతగానితనానికి బి. యన్. డి. ప్రధానాధికారి వెస్సెల్ మంత్రి లించారు.

విషయంలో అమెరికా గూఢచారిశాఖ ఎంత ఘోరంగా వైఫల్యం చెందిందో. అంతకంటె ఎక్కువగా బి. యన్. డి. జెకోస్లోవేకియాలో వైఫల్యం చెందింది.

అల్లాన్ డల్లెస్‌ని కెన్నెడీ అప్పుడు ఉద్యోగంనుండి తొలగించగా, వెంట్‌లాంట్ ఆత్మహత్య చేసుకోవటంని వచ్చింది. రెండు ఘటనలూ యిదే తేదా.

జెకోస్లావేకియాలో కుట్రలు జరిపేందుకు వెంట్‌లాంట్ సుమారు 8000 వేలమంది. గూఢచారుల్ని నియమించాడు.

సోషలిస్టు, కమ్యూనిస్టు పూర్వ చరిత్ర గలిగి జెక్, జర్మన్‌భాషలు మాట్లాడే ప్రతి సి. ఐ. ఎ. ఏజెంటును జూలై ఆగస్టు నెలల్లో ప్రాగ్ పంపినట్లు సోషలిస్టు ప్రభుత్వానికి అందిన రహస్య గూఢచారిశాఖ నివేదికలో బయట పడింది.

పశ్చిమజర్మనీ 12 వ టాంక్‌డివిజనికి చెందిన డిప్యూటీ కమాండరు కర్నల్ ఫెచ్నెనర్, వెంట్‌లాంట్ ప్రత్యేకఆదేశాలపై జెకోస్లావేకియా సరిహద్దుల్లోనే మకాం పెట్టారు,

జెకోస్లావేకియాలో జరుగుతున్న ఘటనల సందర్భంగా యీ ప్రబుద్ధుడు అనేకసార్లు ప్రాగ్‌కు వెళ్ళివచ్చాడు, "అటంప్పెక్" అనే మారుపేరుతో యీ ప్రబుద్ధుడు ఒక ప్రాతిపదికమీదుగా ప్రాగ్‌లో వర్యటించాడు.

ప్రాగ్‌లో సాయుధ కార్యక్రమాలను నిర్దయించడంలోయిరగాదే కీలకమైన పాత్రధారి

పదవినుండి తొలగింపబడిన జెకోస్లావేకియా దేశీయాంగమంత్రి జనరల్ పావెల్‌కు. సోహార్డ దేశాల గూఢచారిశాఖపై తిరుగుబాటు చర్యలను తెలిపినప్పటికీ. అదినిజంకాదని జెక్ మంత్రివర్గానికి పావెల్ చెప్పాడు. కాని ఆ కథ అంతా తర్వాత నిజమేనని రుజువైంది.

పై ఘటనకు వెంట్ లాంట్ పై బాధ్యత మోపబడింది.

ప్రస్తుతం సోవియట్ స్వాధీనంలోవున్న ప్రాగ్‌లో ఫ్రెన్ క్లబ్‌వద్ద ఆగస్టు 21 న పట్టుబడిన అయనాలు, పశ్చిమజర్మనీ మార్కులు అమెరికా డాలర్లు పశ్చిమజర్మనీ బి.యన్.డి. ఏజెంట్లు హెలికాప్టర్లమీద తెచ్చి, ప్రాగ్‌కు తరలించినవే.

వెంట్‌లాంట్ ఏజంట్లే శక్తివంతమైన రేడియో ప్రసారకేంద్రాలను ఏర్పాటుచేశారు కూడా.

వెంట్‌లాంట్ సంహారానే "బ్లాక్‌లైన్" పేరుతో జెకోస్లావేకియా సరిహద్దుల్లో 40,000 మందినైనిలుపు, 1600 టాంకులు. 200 విమానాలు తిరుగుబాటుకు సహాయ పడేందుకు సిద్ధంగా వుంచబడ్డాయి.

జెకోస్లావేకియాలో సామ్రాజ్యవాదులు కుట్రలు విఫలమవడంలోనే. ఆగస్టు 21 న జెకోస్లావేకియా సరిహద్దులనుండి "బ్లాన్‌లైన్" పైనిక దళాలను ఉత్తర బవేరియాకు తరలించారు.

యూరోపియన్ బేఆఫ్‌పిగ్స్ తిరుగుబాటు వైఫల్యానికి వెంట్‌లాంట్ పైనే కీసింగర్, పెన్సేలలు పూర్తి బాధ్యత మోపడంతో, వెంట్‌లాంట్ ఆత్మహత్యకు పాల్పడవలసి వచ్చింది.

—'బ్లిట్జ్' ఆధారంతో

రాజోలులో 500 మందితో ప్రదర్శన

నవంబరు 1 న జరుపాలని నిర్ణయం

రాజోలు, అక్టోబరు 28

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశం అక్టోబరు 22 వ తారీఖు రాజోలులో సంఘాధ్యక్షులు శ్రీ నీతిపూడి గణపతిరావు అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ దేవ ముసలయ్య గత కార్యవర్గ సమావేశం నుండి నేటి వరకు జరిగిన కార్యకలాపాల రిపోర్టు నిచ్చారు.

జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ ఇ. దేవదానం సమావేశానికి హాజరై నవంబరు 1 కార్యక్రమం, కోతల కూలీరేట్లు పెంపుదల. సంఘనిధి గూర్చి వివరించారు.

శ్రీ భూపతి వెంకట నర్సయ్య మోగాలో జరిగిన అఖిల భారత వ్యవసాయ కార్మిక మహాసభను గురించి రిపోర్టునిచ్చారు.

నవంబరు 1 న రాజోలులో 500 మందితో వ్యవసాయ కార్మికుల ప్రదర్శన జరపాలని నిర్ణయించారు.

వరికోతలలో హెచ్చురేట్లు సాధించుకొనుటకు 12 కేంద్ర గ్రామాలలో కేంద్రీకరించి పనిచేయాలని సంఘానికి 500/రూపాయిలు, వరి కోతలు కోయించాలని తీర్మానాలు చేయబడ్డాయి.

రామచంద్రపురం తాలూకాలో

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం యిటీవల జరిగింది.

నవంబరు 1 న వ్యవసాయ కార్మికుల కోర్కెలదినం సందర్భంగా రామచంద్రపురం తహశీల్దారు ఆఫీసుకు - ఆలమూరు డిప్యూటీ తహశీల్దారు ఆఫీసుకు ఊరేగింపులు జరుపుటకు తీర్మానించింది.

ఈ తీర్మానానుసారం వసలపూడి, తాడిపల్లి, పడమర కంద్రిక, ఎండగండి గ్రామాలలో వ్యవసాయ కార్మికుల సభలు జరుపబడి ప్రదర్శనకు సన్నాహాలు గావింపబడుతున్నవి.

వరి కోతలలో హెచ్చు రేట్లు సాధనకు, సంఘ నిధికి వరికోతలు కోయించుటకు కార్యక్రమం నిర్ణయించబడింది. కనీస కూలి 5/- రూపాయలు వుండాలని వివరించుతూ తాలూకా సంఘం తరపున వేయబడ్డ కరపత్రం గ్రామాలలో పంపకం జరుగుతూ, ప్రచారం గావింపబడుతూంది.

టి. బి. ఆస్పత్రి ఉద్యోగుల ప్రదర్శన

విశాఖపట్నంలో

విశాఖపట్నం, అక్టోబరు 25

కార్మికుల సౌకర్యార్థం నిర్దేశించిన బట్టలను, నిబంధనలను అమలు జరపడంలో అనవసరమైన జాప్యాన్ని చేస్తున్నందుకు నిరసన గానూ, ఉద్యోగులపట్ల ఆర్.ఎమ్. వో. అనుసరిస్తున్న పెత్తందారీ విధానాన్ని నిరసిస్తూ. ఇంక్రిమెంట్లను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే చెల్లింపవలసిందిగా డిమాండ్ చేస్తూనూ నేటి ఉదయం ఇక్కడ టి. బి. హాస్పిటల్ వైద్య ఉద్యోగులు ప్రదర్శన చేశారు.

ప్రదర్శనలను ఉద్దేశించి ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గుటమూర్తి, టి. బి. ఆస్పత్రి బ్రాంచి యూనియన్ అధ్యక్షులు శ్రీ దాబూరావు ప్రసంగించారు. (వి.వి.)

సర్దార్ భగత్‌సింగ్ సంస్మరణ సభ

రాజమండ్రి, అక్టోబరు 25

భారత స్వాతంత్ర్యసోధుడు సర్దార్ భగత్‌సింగ్ సంస్మరణార్థం నిన్నరాత్రి కృష్ణారావుపేట యువజన సంఘం కార్యాలయంలో సభ జరుపబడింది.

సభకు యువజన సంఘాధ్యక్షులు శ్రీ నేమాల వీరాస్వామి అధ్యక్షత వహించారు.

శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి (కార్యదర్శి) అహూతులకు స్వాగతంచెప్పారు.

ప్రముఖ రచయిత శ్రీ పడాలరామారావు పట్టణ యువజన సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ సద్భారపు చెల్లారావు, శ్రీ వానపల్లిపెద అప్పారావు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ చంద్రశేఖర ఆజాద్ ప్రభృతుల నిరతిని ప్రశంశించారు.

(వి. వి)

కాళహస్తి మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలు

కాళహస్తి, అక్టోబరు 28

కాళహస్తి మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఇటీవల ఎన్నికలు జరిగినవి, శ్రీయుతులు బి కృష్ణమూర్తి గుడుసుల్, యం. వెంకట సుబ్బయ్య; బి. రామయ్య గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

వెంట్రప్రగడలో శ్రీ కారె రాఘవులు స్మారక సభ

శ్రీ రాఘవులు అడుగుజాడల్లోనే పయనించగలనని ఆయన సతీమణి సుమిత్రాదేవి ప్రతిన

గుడివాడ, అక్టోబరు 28

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా వెంట్రప్రగడలో విశాలాంధ్ర సర్వోన్నత లేఖకుడు మానేజరు అమరజీవి శ్రీ కారె రాఘవులు స్మారక సభ ఈనెల 23 వ తేదీన జరిగింది. శ్రీ రాఘవులు ఈనెల 2 వ తేదీన అస్తమించారు.

వెంట్రప్రగడ పెద్దమాలపల్లి వ్యవసాయ కార్మికులు తమ ప్రియతమ నాయకులు శ్రీ రాఘవులు స్మారకార్థం, గ్రామకూడలిలో ఒక స్థూపాన్ని నిర్మించారు. యీ స్థూపనిర్మాణానికి. శ్రీ కొసరాజు పెద్దబ్బాయి రు. 40 లు యిటుకరాయిని విరాళముగా యిచ్చారు. స్థూపాన్ని అరుణ పతాకాలతో, తోరణాలతో చక్కగా అలంకరించారు. వెంట్రప్రగడ గ్రామ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీకొసరాజు వెంకట్రామయ్యగారు, అనారోగ్య కారణంగా సభకు రాలేక తమ సంతాపమును వ్రాతపూర్వకంగా సభికులకు పంపించారు.

23 వ తేదీ రాత్రి 7 గంటలకు గ్రామ కమ్యూనిస్టు నాయకులు శ్రీ గొరిక రాఘవులు. శ్రీ రాఘవులు జ్ఞాపకార్థం కట్టబడిన స్థూపంలో ఎర్రజెండాను ప్రతిష్ఠించారు. శ్రీ రాఘవులు ఫోటోను స్థూపముపై ఆవిష్కరించారు.

వెంట్రప్రగడ గ్రామ కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ చదలవాడ గోపాలకృష్ణ శ్రీ రాఘవులు జీవిత విశేషాలను, కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి ఆయన సల్పిన నిర్విరామకృషిని వివరించారు

శ్రీ రాఘవులుగారి భార్య సుమిత్రాదేవి స్థూపంవద్ద ప్రజల సమక్షంలో యిలా ప్రతిజ్ఞ చేశారు.

నాభర్త అడుగుజాడలలో నడుస్తాను. మేమిద్దరమూ స్టేజీమీద కళాకారులుగా మీ కందరకు కన్పించే వారలం. కాని ఆయన యికలేరు. నేను మిగిలాను. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి పీడిత ప్రజా వుద్యమాన్ని నిర్మించడానికి. నాభర్త అడుగు జాడలలో పయనిస్తాను. యిదే నాప్రతిజ్ఞ అని సుమిత్రాదేవి స్థూపంవద్ద ప్రతిన బూనారు.

అనంతరం రాత్రి 9 గంటలకు శ్రీ గుడేపెద బసవయ్య అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీఅల్లూరిసీతారామయ్య. రాఘవులు జీవిత విశేషాలను, కార్మికోద్యమానికి, కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి శ్రీ రాఘవులు చేసిన నిర్విరామ కృషిని వివరించారు.

కమ్యూనిస్టు పార్టీ రాజకీయ పాలసీని గురించి జాతీయ ప్రజాస్వామ్య సంయుక్త సంఘటన నిర్మాణావశ్యకతను గురించి శ్రీ అల్లూరి సీతారామయ్య వివరించారు.

అనంతరం ఏలూరు దళం వారిచే బుర్రకథ చెప్పబడింది.

రాజమండ్రిలో దొంగనోట్ల ముఠా

ధనప్రలోభంతో పలువురు నష్టపోతున్న వైనం

రాజమండ్రి, అక్టోబరు 28

"వేయిరూపాయలకు 2వేల రూపాయలు ఇస్తాము. ఆ విలువగల నోట్లలాగే వుంటాయి ఈదొంగనోట్లని బ్యాంకువారే పట్టుకోలేరు" అంటూ ఎరచూపి అమాయకుల వద్ద నుండి వేలాది రూపాయలు దోపిడీ సాగిస్తున్న సుమారు పాతికమంది గల దొంగనోట్లముఠా రాజమండ్రి కేంద్రంగా పనిచేస్తున్నట్లు తెలుస్తూంది. వీరు ఒక క్రమ పద్ధతిలో ఈ దోపిడీ సాగిస్తున్నారని అంటున్నారు.

ఉదాహరణకి ఈ ముఠాలోని వ్యక్తులు నాలుగు డబ్బులు కలిగిన అమాయకమైన అసామీలతో చాలా పెద్ద మనుషులాగ, వ్యాపారస్తులాగ స్నేహం కలిపి కొంతకాలం గడిచిన అనంతరం "దొంగనోట్ల విషయం" సంభాషణలోకి దింపి. ఎదటి వ్యక్తికి బాగా ఆసక్తికలిగాక అతని చేతికి నాలుగైదు నోట్లు నాణ్యగు రకాలు ఇచ్చి హెచ్చుకు రమ్మంటారు. ఆ ఇచ్చే నోట్లు పూర్తిగా ప్రభుత్వ నోట్లు. నిజమైనవి ఇస్తారు. ఆ వ్యక్తి నులువుగానే ఆ నోట్లను మార్చగలుగుతాడు. దానితో ఆ వ్యక్తి కళ్ళకి పూర్తిగా పొరలు గమ్మి మురాకి పశమై పోతాడు.

మొదట్లో కాంపిల్ గానాలు గైదు వేలు తెచ్చుకుంటే సునాయాసంగా పది వేలు వస్తాయంటారు. ఆ దురాశాపరుడు మరి ఆశపోచి స్తే అశాభంగమౌతుందని నాలుగైదు వేలు చెస్తాడు. ఈ దొంగనోట్ల మార్పిడికి ఒక సంకేత స్థలాన్ని, టైమును ఎన్నుకుంటారు. వీరి వుచ్చులో చిక్కిన దౌర్భాగ్యుడు ఆ స్థలానికి నిర్ణయించిన టైముకి డబ్బుతో వస్తాడు. అతని నోట్లు దొంగనోట్ల ముఠా చేతిలో పెట్టిన కొద్ది క్షణాలలో పోలీసులలాంటి వారు ప్రత్యక్షం కావడం జరుగుతుంది. ఆ నోట్లన్నీ పోలీసువారి వశం కాబడతాయి. వారు నిజమైన పోలీసులో, నకిలీ పోలీసులో ఎవరికీ తెలియదు. ఇలాంటి తప్పుడు లావాదేవీలలో దిగినందుకు ఆ పోలీసులకు కొంత దక్షిణ వుంటుందటఅంతే మురాదార్ల దారి మురాదార్లది. సొమ్ము పోయినవాడు ఇంటికి.

నాలుగైదురోజులక్రితం రాజమండ్రికి పదమైళ్ళ దూరంలోగల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద ఈ విధంగా నాలుగు వేల రూపాయలను కాజేసి పోలీసుల భాగోతం ఆడి. ఆ నాణ్యగు వేలూ కొట్టేశారని నమ్మకంగా తెలిసింది.

ఇందులో పరికీకులలు ఒక శీప్రమైన సందేహాన్ని వెలిబుచ్చుతున్నారు. డబ్బు మార్పిడి సమయంలో వచ్చేది నిజమైన పోలీసులా? లేక ముఠాదారులలోని వేషధారులా? పోలీసు శాఖకుచెందిన కొందరికి ఈ విద్యలో అపారమైన ప్రావీణ్యం వుందని వారు ఇలాంటి కేవుమాసీ పనులను చేయాతనిచ్చి భాగస్వాములుగా వుండి ఈ దొంగనోట్ల దోపిడీ ముఠాకి రక్షకభటులుగా వుంటారని కొందరంటున్నారు.

ఏదిఏమైనా రాజమండ్రి కేంద్రంగా ఈ దొంగనోట్ల ముఠా ఇటు శ్రీకాకుళం, పశ్చిమగోదావరిజిల్లాల ప్రాంతాలలోకూడా వ్యాపార కేంద్రాలను స్థాపించి అమాయకులను దగా చేస్తున్నారనేది జనవాక్యం.

ప్రదేశ్ గూఢచారి శాఖవారు వెంటనే కదిలి ఇలాంటి ముఠాలను పట్టుపెట్టడంలో ముందంజ వేయాలని జనం కోరుతున్నారు.

అమరజీవి పోలు వీరాస్వామి సంస్మరణ సభ

వరంగల్, అక్టోబరు 28

వరంగల్ జిల్లా కరాయి పాలెంలో నవంబరు 3 వ తేదీ ఆదివారం 8 గంటలకు అమరజీవి పోలు వీరస్వామి సంస్మరణ సభ జరుగుతుంది. ఈ సభలో శ్రీయుతులు నల్లమల గిరి ప్రసాద్, ఆయల్ల రామచంద్రారెడ్డి, తీగల సత్యనారాయణరావు, కొండపల్లి గోపాలరావు ఉపన్యసిస్తారు.

సింగరేణి గని కార్మికుల సమ్మె నోటీసు జారీ

కొత్తగూడెం, అక్టోబరు 28

సింగరేణి కాలరీస్ కంపెనీలో పనిచేసేలన్ని డివిజన్లలోని మైనింగ్ సర్దార్లు ఓవర్‌మెన్, షాట్‌ఫైరర్లు అక్టోబరు 30 వ తారీఖు తర్వాత ఏ రోజు నుండి అయినా సమ్మె చేయవచ్చని కాలరీస్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజరుకు సమ్మె నోటీసును అక్టోబరు 15 తారీఖు యిచ్చారు.

పత్రికలు

సోషలిస్టు దేశాలపై అసత్య ప్రచారం

ఎడిటర్‌గారికి,

1968 సెప్టెంబరు 18 వ తేదీ జయశ్రీ వారపత్రికను ఇటీవలనే చూడ్డం తటస్థించింది. "జెకోస్లావేకియాపై రష్యా దురాగతం - అమెరికా, రష్యాల కుమ్మక్కు" అనే శీర్షిక క్రింద ప్రచురితమైన వ్యాసంలో సోషలిస్టు దేశాలపై ప్రత్యేకించి సోవియట్ యూనియన్‌పై ప్రపంచ యువజనోత్సవాలలో పాల్గొని సోఫియా నుండి తిరిగి వచ్చిన భారత సోషలిస్టు యువకుల నాయకుల సాక్ష్యం - దాని సారాంశం నన్ను ఆశ్చర్యపరిచాయి.

ఆ వ్యాసంలో - "ఈ విధంగా నిరాశ కలిగిస్తూన్న వాతావరణంలో సమతావాదాన్ని బాగా జీర్ణించుకున్న తూర్పు యూరప్ దేశాల్లో జాతీయవాదం తలెత్తడంతో ఆశక్తిగా లోంది. ఈ ధోరణుల ప్రభావం బలంగానే వుందన దానికి ఇటీవల సోఫియాలో జరిగిన ప్రపంచ యువజనోత్సవాలకు హాజరై వచ్చిన భారత సోషలిస్టు యువకులు నాయకులు ఇస్తున్న సమాచారం మేసాక్ష్యం. అంతేకాదు తెల్లదాతుల యాజమాన్యంనుండివిముక్తి పొందాలనిసోవియట్ యూనియన్ లోని ఆసియా ప్రాంతాలు తహతహలాడు తున్నట్లు ఖచ్చితమైనవార్తలు అందుతున్నవి.

ఇది నిజంగా శుభసూచన" యిలా "సత్యకీర్తి' పేరుతో జెక్‌లో వున్నమనే అవాస్తవాలతో కూడిన వ్యాసం వ్రాశారు. 'అభ్యుదయ' రాజకీయ వార పత్రిక జయశ్రీ ఈ వ్యాసాన్ని ఘనంగా ప్రచురించింది. విడివాదం నెత్తికెక్కి సోవియట్ వ్యతిరేకోన్మాదంలో కొట్టుకునిపోతున్న వారికి. అభివృద్ధి నిరోధకులు, సోషలిస్టు వ్యతిరేకులు-బురభాలు-ఇచ్చే తప్పుడు వక్రీకరణల్ని తమ వాదం బలపర్చుకోడానికి కొందరు ప్రచారం చేసుకుంటారు. దానిలో భాగం తప్ప ఈ వ్యాసం వాస్తవాన్ని వ్యక్తం చేయటం లేదు.

సోఫియా ప్రపంచ విద్యార్థి యువజనోత్సవాల ప్రతినిధి వర్గంలో నేనూ వున్నాను. సోవియట్, తదితర సోషలిస్టు దేశాల ప్రతినిధులతోనూ, ప్రశంతోనూ, 'భారత సోషలిస్టు' యువకులతో పాటు నేనూ వున్నాను. ఆ ప్రజానీకంలోని చైతన్యాన్ని చూసి గర్వపడాల్సిందే పోయి, ఇలా తప్పుడు తడకల్ని ప్రచారం చెయ్యాలని ఎలా వారికి బుద్ధి పుట్టిందో నాకు ద్యోతకం కావడం లేదు.

పెట్టుబడిదారీ విధానంయొక్క దోపిడీ, సామ్రాజ్యవాదపు రాక్షసత్వం తూర్పు యూరప్ సోషలిస్టు దేశాల ప్రజలు భరించినవే! వారు నాటినుండి నేటివరకు సామ్రాజ్యవాదాన్ని ప్రపంచం నుండి పారద్రోలాలనే దృఢ సంకల్పంతోనే వున్నారు. అంతేగాక విప్లవానంతరం ఆయాదేశాలు సాధించిన పురోభివృద్ధికి మూలం శాస్త్రీయ సోషలిస్టు వ్యవస్థ, దానికి సహాయపడ్డ మొట్టమొదటి సోషలిస్టు రాజ్యం సోవియట్ యూనియన్ సహాయసహకారాలుమాత్రమేనని ఆ ప్రజానీకపు ప్రతి మాటలోను ధ్వనిస్తుంది. ఇదీ సర్వత్రా వ్యక్తమైన దృఢాభిప్రాయం.

"సోవియట్‌లో పెట్టుబడిదారీ విధానం ప్రబలిపోతోందో" అని గోలపెట్టిన నక్రదృష్టి గాళ్ళకు ఎన్నేళ్ళయినా అది కనబడకపోగా అక

సోయుజ్-2,3 నౌకల అనుసంధాన ప్రయత్నం

రోదసి నౌకలు నేడు మరోసారి పరస్పరం అతి సమీపానికి వచ్చినట్లు టాస్ ప్రకటన

మాస్కో, అక్టోబరు 28

సోవియట్ యూనియన్ అంతరిక్షంలోకి ప్రయోగించిన సోయుజ్-2, సోయుజ్-3 అంతరిక్షనౌకలు భూమి చుట్టూ పరిభ్రమిస్తూ నేడు మరోసారి పరస్పరం అతిసమీపానికి వచ్చాయి.

సోయుజ్-2, సోయుజ్-3 నౌకలను ఒకదానితో మరొకదానిని సంధించే యత్నంలో భాగం యిదని పరిశీలకులు భావిస్తున్నారు. రెండు నౌకల మధ్య సంధానం జరిగినట్లు యింతవరకు అధికార ప్రకటన ఏదీ వెలువడలేదు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీపత్రిక ప్రావ్దాకంటే ప్రచురించిన వార్తల ప్రకారం రెండు నౌకల సంధానం జరుగుతుందో అర్థమవుతోంది.

నిన్న సోవియట్ అంతరిక్ష యాత్రికుడు తెరిగేనోయ్ సోయుజ్-3 నౌకను స్వయంగా అంతరిక్షంలో నడిపారు.

మంత్రివర్గ సభ్యుల సంఖ్యపై పరిమితి

కాంగ్రెస్ సభ్యుని తీవ్ర వ్యతిరేకత

న్యూఢిల్లీ, అక్టోబరు 28

కేంద్ర మంత్రి మండలి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్యకు గరిష్ట పరిమితి విధించాలని పార్టీ ఫిరాయింపుల అరికట్టడానికి ఈ వర్షా తీసికోవాలనే ప్రతిపాదనను, ఇతర పక్ష కమిటీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య వ్యతిరేకించారు. మంత్రివర్గసంఖ్యపై పరిమితిపెడితే, మెజారిటీ పార్టీ నాయకునికి, సుస్థిరప్రభుత్వం ఏర్పాటు చేయటానికి వీలుకాదని శ్రీ వెంకట సుబ్బయ్య వాదించారు.

జోర్హాట్‌లో బియ్యం గోడౌన్‌ల దగ్ధం

జోర్హాట్, అక్టోబరు 27

గత రాత్రి ఇక్కడ సంభవించిన అగ్ని ప్రమాదంలో బియ్యం, కూరగాయల నిల్వలు వున్న 15 గోడౌన్‌లు దగ్ధమైపోయాయి.

తొలుత బియ్యం గోడౌన్‌లో మంటలు వ్యాపించాయి. అందుకుగల కారణం తెలియరాలేదు.

ప్రఖ్యాత అణు శాస్త్రజ్ఞురాలి మృతి

శేంబ్రిడ్జి, అక్టోబరు 27

అణు సంయోగంపై పరిశోధన గావించి అంతర్జాతీయ గౌరవాన్ని పొందిన ప్రొఫెసర్ లిసేమైట్నర్ నేడు అనుపత్రిలో మరణించింది.

ఆమె వయస్సు 89 సంవత్సరాలు. ఈమె ఆస్ట్రేలియాలో జన్మించిన యూదు జాతీయురాలు.

తాను జరిపిన పరిశోధనల మూలంగానే నాగసాకి, హిరోషిమాలు నాశనమైనాయని ఆమె 1946 లో ఈ దుర్ఘటన జరిగినపుడు విచారాన్ని వ్యక్తం చేసింది.

అణు విచ్ఛేద పరిశోధనలో గావించిన పరిశోధనకు 1966 లో ఆమెకు అమెరికా,అవార్డు యిచ్చింది.

వియత్నాం సమస్య: జాన్సన్ ఆశాభావం

హంటింగ్‌టూన్ (వర్జీనియా), అక్టోబరు 27

ఉత్తర వియత్నాంపై 7 మాసాల పాక్షిక బాంబుదాడుల నిలుపుదల "లాభదాయకమైన, ఉపయోగకరమైన ఫలితాలు" నివ్వగలదని తాను ఆశిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ చెప్పాడు.

అమెరికా చేయగలిగినదంతా చేస్తున్నదని, ఉత్తర వియత్నామీయులతో ఒప్పందానికి రాగల అంశాలను దగ్గరగా నేందుకు ప్రయత్నిస్తుందనిఆయనవిమానాశ్రయంలోమాట్లాడుతూ చెప్పాడు.

పెకెల్లీ. కెంటుక్కీలో కొత్తదాం ఉత్పత్తులలో పాల్గొనేందుకు వెళుతూ ఆయన ఇక్కడి కొలంబీసేపు ఆగాడు.

ఉత్తర వియత్నాంలో అధికప్రాంతాలపై బాంబు దాడులను నిలుపు చేయాలన్న గత మార్చినెల 31 నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, ఆ నిర్ణయం వివేకమయిన దని భావిస్తున్నాను. విశ్వసిస్తున్నా నని జాన్సన్ చెప్పాడు.

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ఫ్రాన్స్ అధ్యక్షుడు డాగాల్ నేడు అంగారానుండి ఇస్తాంబుల్ చేరాడు. ఇక్కడి రెండురోజులపాటు తుర్కీలో పర్యటనలు జరిపారు.

అయన నేడు టర్కీ అధ్యక్షుడు సునేతో సెగింబులపాటు చర్చలు జరిపారు.

పరంగల్ తాలూకాలో

వ్యవసాయ కార్మికుల ప్రదర్శనకై సన్నాహాలు

వరంగల్లు, అక్టోబరు 27

వరంగల్లు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం నేడిక్కడ సమావేశమై, నవంబరు 1 వ తేదీ వ్యవసాయ కార్మిక ప్రదర్శనాన్ని విజయవంతం చేసే మార్గాలను గురించి చర్చలు జరిపారు.

తరెట్టరు కార్యాలయం ముందు నవంబరు 1 న జరిగే ప్రదర్శనానికి. ధర్మసాగర్, యశ్వంతాపూర్, సాయిపేట, సంగం మొదలైన గ్రామాలనుండి 2 వేలమంది ప్రదర్శకులను తీసుకురావాలని కోటాలు తీసుకొన్నారు.

పార్టీసభ్యులను చేర్చించేందుకుకూడా కోటాలు తీసుకోబడ్డాయి.

వరంగల్లు తాలూకాలోని సంగం, ధర్మసాగర్, ఎల్లాపూర్లలో, నవంబరు మాసంలో ప్రజాసేవాదళ శిక్షణ శిబిరాలను నడపాలనీ, వాటి ప్రారంభోత్సవానికి రాష్ట్రపార్టీ నాయకులను ఆహ్వానించాలనీ తీర్మానించబడింది.

వరంగల్లు తాలూకాలో కరువు పరిస్థితులను గురించి చర్చించి, కరువునివారణకార్యక్రమాలు చేపట్టటంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసించారు.

నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ రౌడీవర్గీయులు, స్థానిక కాపర్ల సభ్యుడు. కోకల లక్ష్మి రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ గూండాలు ధర్మసాగరంలో జరుపుకోన్న దాడులను-యీ రెండుచోట్లా పోలీసులు కాంగ్రెస్, గూండాలతో చుమ్మక్కవటాన్ని సమావేశంలో తీవ్రంగా ఖండించారు.

ఎవరైతేనేమి ఇంజనీరే

రాజమండ్రి, అక్టోబరు 27

ఇక్కడి చేపరుమిల్లు ఇంజనీరు పదవిని స్వీకరించేందుకు వచ్చిన ఇంజనీరును మున్సిపల్ ఇంజనీర్ అని భావించి మున్సిపల్ సిబ్బందిపొరపాటుగా సత్కరించారు.

ఈఘటన నిన్న జరిగింది. మున్సిపల్ ఇంజనీరును స్వాగతం చెప్పేందుకు సిబ్బంది రైల్వేస్టేషన్‌కు వచ్చారు.

నూరు ఇంజనీరులని ఒక వ్యక్తిని ప్రశ్నించగా అవునని సమాధానం రాగానే అక్కడే పుష్పమాలాలంకృతుని గావించి కారులోమున్సిపల్ ఆఫీసుకు తీసుకువెళ్ళారు.

నన్ను లోద్దానపచ్చేందుకు ఎవరూ రాలేదే అని వెతుక్కుంటూ వచ్చిన మున్సిపల్ ఇంజనీరును సిబ్బంది తమ మధ్యనున్న పేపరు మిల్లు ఇంజనీరునను చూపారు. అదే సమయంలో పేపరుమిల్లు ఎక్కడ అని స్వాగతం పొందిన ఇంజనీరు అడిగారు.

జరిగిన పొరపాటును గ్రహించి పేపరు మిల్లు ఇంజనీరు నవ్వుతూ వెళ్ళారు.

జెక్-స్లోవాక్ రాష్ట్రాల ఏర్పాటు

జాతీయ అసెంబ్లీచే బిల్లు ఆమోదం

ప్రాగ్, అక్టోబరు 27

ఒకే ఫెడరల్ ప్రభుత్వం క్రింద జెక్, స్లోవాక్ అనే రెండు రాష్ట్రాలుగా దేశాన్ని విభజించే రాజ్యాంగ పరమైన బిల్లును నేడు జెకోస్లోవేకియా జాతీయ అసెంబ్లీ ఆమోదించినట్లు జెక్ వార్తాసంస్థ "సెటికా" ప్రకటించింది.

స్లోవాక్ ప్రజలకు ప్రథమంగా స్వయం ప్రతిపత్తినిస్తూ ఈ చారిత్రాత్మకమైన చట్టం ఆమోదించబడింది.

40 లక్షలమంది నివాసితులుగల స్లోవాక్‌కు ఫెడరల్‌రాజ్యంలో భాగంగా విస్తృతపరిధిలో స్వయం ప్రతిపత్తి లభిస్తుంది. గతంలో సాంస్కృతికంగా, ఆర్థికంగా, బొహేమియా మెరావియాల్లో నివాసితులుగావున్న జెక్ భాషమాట్లాడే ప్రజలు అధిపత్యం వహిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ పలుకుబడి పెరగడంతో

జెకోస్లోవేకియా మాజీ అధ్యక్షుడు అంటోనియన్ నోవోట్నీని జనవరిలో అధికారం నుండి తొలగించిన తదుపరి కార్మికవర్గంలో కమ్యూనిస్టుపార్టీ పలుకుబడి పెరిగిందని జెకోస్లోవేకియా ప్రధాని సెర్నిక్ సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియాలో వ్రాసిన వ్యాసంలో తెలియజేశారు.

తమ దేశ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఇజ్వెస్తియాలో ఈవ్యాసం వ్రాశారు.

"అత్యవసర సమస్యలను పరిష్కరించడాన్ని 1968 జనవరిలో జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించినపుడు అది కార్మికుల పక్షాన నిలిచింది.

"మా ప్రజల ప్రయోజనాల కనుగుణంగా పార్టీ తన అగ్రగామిపాత్రను నెరవేర్చుచున్నది; కార్మికవర్గంలో తన పలుకుబడిని పెంపొందిస్తున్నది" అని సెర్నిక్ వ్రాశారు.

జెకోస్లోవేకియాలో వార్సాసేనల్లో కొలది భాగం తాత్కాలికంగా ఉండటానికి సంబంధించిన ఒప్పందాన్ని ఆయన ప్రస్తావిస్తూ వార్సా ఒడంబడికను పటిష్టవంతమొనర్చడమే దాని ప్రధానోద్దేశ్యమన్నారు విచ్ఛిన్నకరశక్తులు, సామ్రాజ్యవాదుల ప్రమాదానికి వ్యతిరేకంగా అది గట్టి హామీ నిస్తుందన్నారు.

జనవరినాటినుండి జెకోస్లోవేకియా పార్టీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలను సెర్నిక్ జలపరిచారు.

ప్రభుత్వ ఉత్సవాల్లో ప్రజాపనస్థారాలు

జరపరాదని లౌకిక రాజ్యవాదుల మహాసభ తీర్మానం

కృష్ణయవాత, అక్టోబరు 28

ప్రజాస్వామ్య స్వేచ్ఛాపథన భారతదేశం పనుపుతకు హానిగా భారత ప్రభుత్వం లౌకిక విధానాలనుపరిపాలనంగాపాటించాలనీ,అందుకు నిమిత్తం ఏ మంత్రి అయినాసరే తన అధికార హోదాలో ఎట్టి మతసంబంధమైన ఉత్సవాలలోను పాల్గొనరాదనీ ప్రభుత్వరాష్ట్రాలయాలలో ఏ మతానికి చెందిన చిహ్నాలు, విగ్రహాలు తదితరాలు పెట్టి పూజాదికాలు జరపరాదనీ డిమాండుచేస్తూ ఇక్కడ నిన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ లౌకిక రాజ్యవాదుల మహాసభ తీర్మానించింది.

దేశంలో అల్పసంఖ్యాక వర్గాలను ఈ రాజ్యం ప్రత్యేక మతానికి చెందిన వారి పబుపుండిక్రింద అధికారంక్రింద పున్నదున్న అనుమానభావం తలెత్తకుండా ఉండాలంటే ఇది చాలా అవసరమని మహాసభ తీర్మానంలో అభిప్రాయ పడింది.

శ్రీ వావిలాల అధ్యక్షతన జరిగిన యీ మహాసభను బొంబాయి హైకోర్టు జడ్జి శ్రీ తార్కుండే ప్రారంభించిన విషయం వారకు అవ విదితమే. మహాసభ మొత్తం 7 తీర్మానాలను ఆమోదించింది.

"ప్రముఖవ్యక్తులు కొన్ని రాజకీయ గ్రూపులు. ప్రభుత్వంలో కొందరుకలసి లౌకిక ప్రజాస్వామ్యమంటే జాతిధేనాలను పాటించకపోవడం మాత్రమేనని అర్థంచెప్పు అ విధంగా లౌకికవ్యవస్థను దెబ్బతీయుచుంటట్లు ఈ సభ తీవ్రనిరసనను వ్యక్తపరుస్తున్నది.

లౌకిక ప్రజాస్వామ్య రాజ్యంఅన్నది, మతాలమధ్య, మధ్యేమార్గాన్ని అవలంభించటం మాత్రమేగాక మత పతేతర విధానాలలో కూడా ఏ పద్ధతినీ అవలంబి పరుచుపని ఈ మహాసభ లౌకిక రాజ్యాన్ని నిర్వచిస్తున్నది.

రాజ్యంలో మతానికి ప్రాధాన్యత పెరిగిపోవటం వట్ల సమావేశం తీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తోంది. ఏ మంత్రి అధికార హోదాలో ఎట్టి మతోత్సవాలలోను పాల్గొనరాదు. పూజలు ఇతర ఉత్సవాలు మున్నగునవి ప్రభుత్వానికి సంబంధించిన. ఏ ఉత్సవాలలోను జరుపరాదు.

మతపద్ధుల మంత్రిత్వశాఖ రద్దు గావించబడాలి. మతసంస్థల అస్తులపై పన్నులు విసహాయింపు ఇవ్వరాదు.

భారత రాజ్యాంగంలోని 44 వ అర్టికల్ క్రింద భారతప్రజ అందరికీ వర్తించేవిధంగా చట్టరూపేణా ఉత్తర్వు గావించాలని ప్రభుత్వాన్ని సమావేశం కోరుచున్నది.

గోవధను నిషేధించాలన్న పేరుతో కొన్ని వర్గాల ప్రారంభిస్తున్న ప్రచారం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తపరుస్తున్నది.

ప్రస్తుతం అలంకారంగా లేక సాంప్రదాయ విధానం ప్రవేశపెడుతూ చేస్తున్న పలితం పట్ల మహాసభ నిరసన వ్యక్తపరుస్తున్నది.

దేశంలోని ప్రజలలో లౌకిక ప్రజాస్వామ్య భావనాభివృద్ధికి కులాల వినాశం రూపుమాపాలి. కులాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి.

భాక్రా విద్యుత్ ప్రాజెక్టుకు కేంద్రరుణం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

భాక్రా ప్రాజెక్టు పరిధిలోని విద్యుత్ ప్రాజెక్టును పర్యవసాన సంవత్సరానికి గాను కేంద్రం రు. 149.80 లక్షలరుణం మంజూరు చేసింది.

ఈ రుణంలోనుండి పంజాబ్ ప్రభుత్వం వాటా రు. 81 లక్షలు- హర్యానా వాటా రు. 81 లక్షలు, రాజస్థాన్ వాటా రు. 27 లక్షలు పుంటుంది.

ఈ రుణాన్ని 20 సంవత్సరాల్లో తీర్చవలసివుంటుంది. దీనిపై సాలీనా 5 3/4 శాతం వడ్డీ వుంటుంది.

ఈ రుణంలో యింకరరకు ప్రాజెక్టుకు కేంద్రం రు. 34.47 కోట్లు యిచ్చింది.

పార్టీ మార్పిడి దార్లపై ఆంక్షలు

శ్రీ ద్వివేది సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 27

పార్టీ మార్చుచున్న వారి శాసనసభ, లేదా పార్లమెంటు సభ్యత్వం దానంతట అదే రద్దు అయేవిధంగా చట్టంలో ఏర్పాటు వుండాలని లోక్‌సభ సభ్యుడు పి. ఎస్. పి. నాయకుడు ఎస్. ఎన్. ద్వివేది పార్టీ ఫిరాయింపు దార్ల విచారణ కమిటీకి సూచించారు. తెలిపారు.

పార్టీ మార్చిన సభ్యుడు అ స్థానంనుండి తిరిగి ఎన్నిక కావాలని అయన అన్నాడు.

రాజకీయ స్థిరత్వానికి ఈ విధమైన న్యాయ సంబంధమైన ఆటంకం వుంటటం అవసరమని శ్రీ ద్వివేది అన్నారు.

స్వతంత్రులుయూడా తమ పైభరిని మార్చుకున్నవుడువారిని ఫిరాయింపుదార్లకింద జమకట్టాలని వారిని ఫిరాయింపు దార్లను చేర్చుకున్న పార్టీ ఎన్నికల గుర్తును ఉపసంహరించాలని అయన సూచించారు.

ప్రజ్ఞాశాలి శ్రీ పర్వతనేని

షష్టిపూర్తి ఉత్సవంలో ప్రముఖుల ప్రశంసలు

విజయవాడ, అక్టోబరు 27

"ప్రజ్ఞాశాలి, రుజువర్తనుడు, స్వయంకృషితో ఉన్నతస్థాయి సందినవాడు శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య" అని నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన షష్టిపూర్తి ఉత్సవ సభలో పలువురు పట్టణ ప్రముఖులు ప్రశంసించారు.

షష్టిపూర్తి సన్మాన సంఘం ఆధ్వర్యాన స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన బ్రహ్మాండమైన ఉత్సవ సభకు ఆంధ్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. విజయవాడలో పారిశ్రామిక సంస్థలన్నవే లేని రోజులలో, 1930 లోనే ఆడిటింగ్ వృత్తిని చేపట్టి అనేకమంది యువకులకు అ వృత్తిలో శిక్షణనుగరిపి,ఈనాడు ఆంధ్రరాష్ట్రం లోనేగాక, దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ఆడిటింగ్ సంస్థను నడుపుతూ, ఎన్నో పారిశ్రామిక సంస్థలకు సహకరిస్తూ దేశ పురోభివృద్ధికి గణనీయమైన సేవలొనరిస్తున్న శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య కృషిని సభలో వక్తలు ఉగ్గడించారు.

శ్రీయుతులు డిసిసిబి, నార్లవెంకటేశ్వరరావు, నీలంరాజు వెంకటశేషయ్య, ఎం.ఎల్.సి. రాజా, డాక్టర్ చలపతిరావు, డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, పాటిబండ్ల సుందరరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు లు శ్రీపర్వతనేనిబహుముఖ ప్రజ్ఞనుశ్లాఘించారు.

అంతకుముందు సన్మానసంఘం తరపున శ్రీ కె. ఎన్. ఎస్. ప్రసాద్ సన్మాన పత్రాన్ని సమర్పించారు.

బాట్లింగ్‌బాల్ అసోసియేషన్ సమ్మేళన తరపున శ్రీ ప్రసాద్, వాణిజ్య మండలి సభ్యుల తరపున శ్రీ పి. వి. సుబ్బయ్య బ్రహ్మయ్య ఇండస్ట్రీస్ పూర్వ, ప్రస్తుత సంబంధీకుల తరపున శ్రీ కె. వీరభద్రరావులు సన్మానపత్రాలను సమర్పించారు.

శ్రీ పర్వతనేని తనకు లభించిన సన్మానానికి సవినయంగాకృతజ్ఞతలుతెలుపుతూ, తాను స్వకృషితంగా,పృథివీత్యాగ కృషిచేసానని,తన కంతో సహకరించిన తనసహచరులే నిజంగా ఈ సన్మానానికి అర్హులనీ చెప్పారు.

తాను ప్రభుత్వపర్యటనలో ఉండినట్లయితే ఈ మాత్రం సేవలేగ అవకాశం తనకు లభించేదిగాదన్నారు. సభాప్రారంభంలో శ్రీ ఎం. సీతారామరావు, శ్రీ పర్వతనేనిగారిపరిచయంచేశారు. శ్రీనివాసబాబురావు సంధానసమర్పణ చేశారు. అంతకుముందు శ్రీ బ్రహ్మయ్య, రైస్‌మిల్లర్స్ హాల్‌వద్దకు రాగానే అయన గౌరవార్థం పిందుసుందరం నాయుగ్రనేర్పు పంది, వాయుగుచేయబడ్డానికిటి వైపుగా 80 కిలోమీటర్లదూరం పట్టుకొని మనుషులువిలుచుచున్నారు. అయనకు స్థానప్రముఖులు 60 మంది పూలమాలలు వేశారు. ఈ ఉత్సవం తాంతా, కలసత్రం రీయబడింది. అనుతరం శ్రీ బ్రహ్మయ్య గౌరవార్థం విందు జరిగింది.

రైల్వే ఫెడరేషన్ సమావేశం స్థలం మార్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ఈ నెల 30,31 తేదీలలో అమృతసర్‌లో సమావేశం కానున్న అఖిల భారతరైల్వేమెన్ ఫెడరేషన్ అదేరోజు ఢిల్లీలో సమావేశం కాగలదు.

ఉత్తర బెంగాల్ వరద నష్టాలకు కేంద్రానిదే బాధ్యత

శ్రీ అజయ ముఖర్జీ విమర్శ

కలకత్తా, అక్టోబరు 27

కేంద్రప్రభుత్వమే గనుక సర్వతోముఖ వరద నివారణ పథకాన్ని చేపట్టియుంటే, పశ్చిమ బెంగాల్లో యిటీవల వచ్చిన వరదల వలన అంత భయంకరమైన నష్టాలు సంభవించి యుండేవి కావని పశ్చిమ బెంగాల్ హోమ్ వ్యవహారాలు ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ అజయముఖర్జీ, యు. ఎస్. ఐ. విలేకరితో అన్నారు.

ఉత్తరబెంగాల్లో యిటీవల సంభవించిన వరదల్లో ప్రజలు విశేషమైన కష్టనష్టాలు పాలయ్యారనీ, దానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అనీ శ్రీ ముఖర్జీ విమర్శించారు.

కేరళరాష్ట్రంలో రేషన్ పెంపు

తిరువనంతపురం, అక్టోబరు 27

కేరళ రాష్ట్రంలో వయోజనులకు నేటి నుండి బియ్యంరేషన్‌ను తలాకు 120 గ్రాములకు పెంచారు.

రాబోయే కొద్ది వారాలదాకా ఈ పరిమాణం బియ్యం రాష్ట్రానికి వస్తున్నాయని అధికారులు వార్తలందాయి.

విశాలాంధ్రపై దుష్ప్రచారం

(1 వ పేజీ తరువాయి)

సమితి గవర్నింగ్‌బాడీ సభ్యులు వారి అభిప్రాయాలను అమోదించింది.

అతివాదపార్టీలలోని చిన్న చిన్న సమూహాలు తమను గౌరవంతులు కొనదంగాను చేసే ఒక వార్త పత్రిక పతాక శీర్షికలతో [illegible] తాన్ని పత్రంగా నిర్మించింది [illegible] నాయకత్వంలో చీలికలుగల్గు [illegible] అసూత్ర పల్పన, నచ్చి అబద్ధ [illegible]



తెలుగులో

గోర్కీ పుస్తకాలు

నా బాల్యపేప	398	పేజీలు	రు. 3-20
నా ప్రపంచం	380	,,	రు. 6-00
నా విశ్వవిద్యాలయాలు	170	,,	రు. 1-70
డాలరు విశాచం	38	,,	రు. 1-50
అమ్మ			రు. 3-00

పోస్టేజి అదనం

★

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్డు, విజయవాడ-2

పీపుల్స్ బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్.

గీరుకోకండి!

అన్ని చర్మవ్యాధులకు వాడండి.

ఎగ్జిమా, రింగ్‌వోమ్, స్కేబీస్ మున్నగు చర్మవ్యాధుల నుండి మీకు త్వరగా, నిరపాయంగా, పూర్తి నివారణము లభించును.

అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

తయారుచేయువారు: అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4.

FDSADL995TE

మరమ్మతు ఖర్చును కాపాడుకోండి!

మైకో ఫిల్టర్ ఇన్సర్ట్‌ను ఉపయోగించి మీ మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్‌మెంట్‌ను రక్షించుకోండి.



MICO LICENCE BOSCH

మైకో ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు

అధికారముపొందిన ప్రతినిధులు:

■ దుర్గా డీజిల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2 ■ పయనీర్ ఆటోమొబైల్స్, ట్రంక్ రోడ్డు, గుంటూరు-1 ■ ప్రీమియర్ ఏజన్సీస్, 'దుర్గాభవన్', 141, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్,రామదాసు బిల్డింగ్స్ పో. బా. నెం 13, మాధవ రోడ్డు, కాకినాడ ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, బందరు రోడ్డు, విజయవాడ-2 ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్,రామదాసు బిల్డింగ్స్, బొగార రోడ్డు, విశాఖపట్టణం-4. ■ స్వస్తిక్ డీజిల్ & ఇంజనీరింగ్ కార్పొరేషన్, కంగన్ దుకాణ సెంటు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు.

ASP-MICO-162 TEL

లండన్‌లో

50 వేలమందితో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

వియత్నాంలో దురాక్రమణకు నిరసన

లండన్, అక్టోబరు 27

లండన్ పురవీధుల మధ్య నేడు 50 వేలమంది యువకులు, విద్యార్థులు, వియత్నాంలో అమెరికా దురాక్రమణకు నిరసనగా పెద్ద ప్రదర్శన జరిపారు. ఇంత పెద్ద ప్రదర్శన ఇటీవల జరుగలేదు.

నగరంలో పోలీసు కావలా పెద్ద యెత్తున ఏర్పాటు చేయబడింది.

40 వేలమందికి పైగా ప్రదర్శనలో పాల్గొన్నారని అంచనా. థేమ్సునది ఒడ్డు నుండి స్క్వేర్ వరకు ప్రదర్శన సాగింది.

అక్కడినుండి వారు ప్రభుత్వ కేంద్రమయిన వైట్‌హాల్ వద్దకు, అ తదుపరి బ్రహ్మాండమైన బహిరంగ సభ నిమిత్తం హైడ్ పార్కుకు వెళ్లారు.

ప్రదర్శకుల్లో అనేక మంది, ఎర్రజెండాలను, వియత్నాం జాతీయ విముక్తి సంఘటన పతాకాలను చేబూనారు. "హో చీ మిన్ జిందాబాద్, వియత్నాం నుండి అమెరికా వైదొలగాలి" అని నినాదాలిచ్చారు.

నైజీరియాకు బ్రిటిష్ ఆయుధ సరఫరాలను నిరసిస్తూ బ్రాయుబడిన ప్లే కార్డులను కూడా కొందరు ప్రదర్శకులు చేబూనారు.

అమెరికా దౌత్యకార్యాలయం ఎదుట 2 వేలమందికిపైగా ప్రదర్శకులకు పోలీసులకు ఘర్షణ జరిగింది.

పోలీసు వలయాన్ని ఛేదించుకొని ముందుకు వెళ్ళాలికి కొందరు ప్రయత్నించడంతో ఈ ఘర్షణ జరిగింది.

అరెస్టులు

పోలీసులను, ప్రదర్శకులను జరిగిన సంఘర్షణ సందర్భంగా 38 మంది గాయపడ్డారు. వీరిలో 8 మంది పోలీసులున్నారు. మొత్తం 24 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్రదర్శన అనంతరం. ప్రదర్శన ఏర్పాటు చేసిన వారిలో ప్రముఖులు వియత్నాం సంఘీభావ కమిటీ నాయకులు, పాకిస్తాన్‌కు చెందిన 26 సంవత్సరాల తరీక్ అలీ పత్రికల వారితో ప్రసంగిస్తూ ఈ ప్రదర్శన తమ ఉద్యమానికి నాంది గీతమని హెచ్చరించారు.

విద్యార్థుల అదరణ

బ్రిటన్ నాలుగు చెరగుల నుండీ, యితర ప్రాంతాల నుండి వచ్చిన ప్రదర్శకులకు వైద్య, నివాస సౌకర్యాలు కలగించడానికి తాము అక్రమించుచున్న భవనాలను ఖాళీ చేయగలమని లండన్ ఎకనామిక్స్ స్కూలు విద్యార్థులు ప్రకటించారు.

వైట్‌హాల్‌గుండా ప్రదర్శన సాగిపోతున్న సమయంలో వియత్నాం సంఘీభావ కమిటీ నాయకులు తరీక్ అలీ నంబర్ 10 డౌనింగ్ స్ట్రీట్‌లో బ్రిటిష్ ప్రధాని విల్సన్ నివాస గ్రహానికి వెళ్ళి ఒక మెమొరాండం సమర్పించారు. వియత్నాం యుద్ధాన్ని ఇరుకంచ ఖండించింది అమెమొరాండంలో తెలిపారు.

ఆస్ట్రేలియా ప్రభుత్వ కార్యాలయం ముందు ఆస్ట్రేలియా జాతీయ పతాకాన్ని తగులబెట్టడానికి ప్రదర్శకులు ప్రయత్నించారు తాని అరోపించారు.

శ్రీ చౌవన్ సమర్థన

కేరళకు రిజర్వు పోలీసును పంపిన విషయమై

న్యూఢిల్లీ, అక్టోబరు 27

కేంద్రోద్యోగుల సమ్మె సందర్భంగా కేరళకు రిజర్వు పోలీసును పంపిన చర్యను శ్రీ చవన్ గట్టిగాసమర్థించుతుంటూ శ్రీనంబూద్రిపాద్ లేఖకు జవాబు రాశారు.

కేరళపై కక్షతో రిజర్వు పోలీసును పంపలేదని, హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంగా మద్రాసుకు, ఇటీవలనే బెంగాల్‌కు కేంద్రం రిజర్వు పోలీసును పంపిందని ఆయన అన్నారు.

స్థానిక పోలీసు కేంద్ర అస్తులను రక్షించే సంఖ్యలో లేనపుడు ఏరపడే నిర్ణయంతో రిజర్వు పోలీసును పంపవచ్చునని, కొన్ని సందర్భాలలో సంప్రదించేందుకు సౌకర్యపడదని ఆయన అన్నారు.

అర్టికెన్సు అమలు పట్ల విముఖతను వుపయోగించామని శ్రీ నంబూద్రిపాద్ తెలిపిన విషయాన్ని అయన తిరస్కరించారు. అర్టికెన్సు అమలును కేరళ తిరస్కరించినందుకు కేంద్రం లీప్రంగా పరిగణిస్తోందని శ్రీ చవన్ అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక వాయిదా

భోపాల్, అక్టోబరు 27

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విషయం ఏకాభిప్రాయం కుదరక వాయిదా పడింది.

అధ్యక్ష పదవికి మాజీ మంత్రి సరదారింగ రావు దీక్షిత్, డి. పి. మిశ్రాలు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలు ఏకగ్రీవంగా జరగాలని వాయిదాలు నిర్ణయించబడుతున్నాయి.

ప్రకటన

సీతారామపురం మునిసిపాలిటీలో పైపులైను ఫిట్టరుగా పనిచేయుటకు పూర్తి అర్హతలు కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 4—11—68 వ తేదీ లోపుగా దాఖలు చేసుకొనవలెను. జీత భత్యములు వగైరా ప్రభుత్వము వారిచే కాంక్షను చేయబడిన రేట్ల ప్రకారముగా ఇవ్వబడును. తదుపరి విషయములు ఆఫీసు పనిచేయు దినములలో తెలుసుకొనవచ్చును. మరియు ఈ దిగువ నుదహరించిన అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే జారీ చేయబడిన హాటరు వర్క్సు పైపులైను ఫిట్టరు సర్టిఫికెట్టు కాని, లేక 10 సం॥ ల అర్హతగా పనిచేయుచూ పైపులైను ఫిట్టరు పనికో అనుభవము కలిగియున్న వారలకు వారి అనుభవమును బట్టి యుద్యోగము ఇవ్వబడును.

[సం.] జె. పద్మనాభరావు.
కార్యదర్శి
పురపాలక సంఘం, సామర్లకోట,
తి. 19—10—68.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు

నోటిఫికేషన్

1968 సెప్టెంబరు నెలలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, అమృత బజార్ పత్రిక, టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర మరియు అంగారే పత్రికలలో ప్రకటించినట్లు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, బాలాపేట, సికింద్రాబాద్-17. వారి నుండి పెద్ద మొత్తములలో నేయి కొనుటకు టెండర్లు తీసుకొనుటకు తుది గడువు 31-10-1968 వరకు పొడిగించబడినది. టెండర్లు 31-10-1968వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు తీసుకోబడి తిరిగి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును.

ప్లాంట్ మేనేజరు

విజయవాడ యస్. టి. వో సభలో విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తున్నారు.

డిమాండ్ల సాధనకు ఉధృత పోరాటం

రైల్వే ఉద్యోగుల సభలో శ్రీ ప్రియగుప్తా హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 28

కేంద్ర ఉద్యోగుల డిమాండ్లు సాధించబడేవరకూ విశ్రమించని, విరామమెరుగని పోరాటం సాగిస్తీరుతుందని నిన్న సాయంత్రం యిక్కడ రైల్వే కార్మికుల సభలో అఖిలభారత రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్తా హెచ్చరించారు.

ఈ సభను దక్షిణ, మధ్య రైల్వేమజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. యస్. యన్. మూర్తి అధ్యక్షత వహించారు.

కేంద్ర ఉద్యోగుల ఐక్యతను సెప్టెంబరు 10 నమ్మె నిరూపించిందని, కేంద్ర ఉద్యోగులు తమ ఐక్యతాశక్తిలో ప్రభుత్వ అర్థి నెన్నును కొనరించుటకు ఎదుర్కొని పోరాడవలసి వస్తుందని అన్నారు.

ఉద్యోగుల నమ్మెపట్ల దేశవ్యాపితంగా కార్మికులు, విద్యార్థులు, సహిళలు, వివిధ రాజకీయ పార్టీలు సంఘీభావాన్ని ప్రదర్శించాయని తెలిపారు.

రుణాన్యసరిహద్దు రైల్వేలో నమ్మెచేసిన ఉద్యోగులపై, ప్రజాధికంపై ప్రభుత్వం తన పోలీసులను ప్రయోగించి కాల్పులు జరిపించి కార్మికులను పొట్టన పెట్టుకున్నదని గర్భిణీస్త్రీలనుకూడ పోలీసులు బూటుకాళ్ళతో తన్నడంవలన గర్భస్రావంకూడా అయిందని ఆయన తెలియజేశారు.

నమ్మె అనంతరం కేంద్ర ప్రభుత్వం పగసాధింపువర్యలను పూనుకొని తన నిజ స్వరూపాన్ని వెల్లడిచేసుకున్నదని, ఉద్యోగులనాయకులు నిరవధిక నిరాహారదీక్ష హూనడంవలననే ప్రధాని, కేంద్రమంత్రి వర్గంవిగివచ్చి 40 వేలమంది తాత్కాలిక ఉద్యోగులను యిచ్చిననోటీసులను ఉపసంహరించిందని అన్నారు.

ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేయబడిన వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చించడం, ఉద్యోగులపై ప్రయోగించిన యితర చర్యలను ఉపసంహరించేవరకూ పోరాటం సాగిస్తామని, ఉద్యోగాలు పోయిన వారికి ఉపాధి లభించేంతవరకు యూనియన్ సహాయపడుతుందని శ్రీ ప్రియగుప్తా హామీ యిచ్చారు.

నమ్మె అనంతరం ఏర్పడిన సమస్యలపైనే గాక, ప్రధాన డిమాండ్ ఐన కనీస వేతనం, రైల్వే ఉద్యోగులను సంబంధించిన ఇతర డిమాండ్లు సాధించబడేంతవరకూ విరామమెరుగని పోరాటాన్ని నిర్వహించాలని ఆయన ఉద్ఘాటించారు.

సభా ప్రారంభంలో యూనియన్ నాయకులు శ్రీ శ్రీహరి ఉపన్యాసకులను వేదికపైకి ఆహ్వానించారు.

అరెస్టు అయి ఉద్యోగాలనుంచి తొలగింపబడిన శ్రీయుతులు వెంకటరావు, జయరావు, నాయకులను పూలమాలలతో శ్రీ ప్రియగుప్తా అభినందించారు. వారి పోరాట చైతన్యాన్ని కొనియాడారు.

ఈ సభలో రైల్వే ఉద్యోగులేకాకుండా ఎన్.జి.ఓ.లు, తంతి - తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ కనీస వేతనంపై సదస్సు

విజయవాడలో నవంబరు 9 న

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 27

నవంబరు 9 వ తేదీన విజయవాడ పట్టణంలో జాతీయ కనీస వేతనంపై సదస్సు జరపాలని నేటి ఉదయం యిక్కడ ఎన్. జి. ఓ. హోమ్‌లో జరిగిన కార్మిక సంఘాల, ఉద్యోగుల సంఘాల ప్రతినిధుల సంయుక్త సమావేశం నిర్ణయించింది.

నిటి ప్రేడ్ యూనియన్ కౌన్సిలు, తంతి-తపాలా ఉద్యోగుల సమన్వయ సంఘం లర్జ్యాన లగ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి రాష్ట్ర ఎన్. జి. ఓ. అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బి. వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

తంతి-తపాలా ఉద్యోగుల, ప్రతినిధులు, రైల్వే, రాష్ట్రప్రభుత్వోద్యోగుల, పట్టణంలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ బి. వి. రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ స్వభావాన్ని గురించి వివరించారు.

నిటి ప్రేడ్ యూనియన్ కౌన్సిలు ప్రధాన కార్యదర్శి శ్రీ బూరాడ సీతారామయ్య, కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు, తంతి-తపాలా ఉద్యోగుల సమన్వయ సంఘం కన్వీనరు శ్రీ సి. రామమూర్తి, రైల్వేకార్మిక నాయకులు శ్రీ సి. హెచ్. శివరామశర్మ, జాతీయ కనీస వేతనం పట్టుపూర్వోత్తరాలను డిమాండ్ సాధనకు ప్రభావ సమీకరణ చేయాల్సిన అవసరతను గురించి తమ ప్రసంగాలలో వివరించారు.

చర్చల అనంతరం నవంబరు 9వ తేదీన జాతీయ కనీసవేతనంపై సదస్సు జరపడానికి, నవంబరు 15 న ప్రదర్శనలు, సభలు జరపడానికి సమావేశం నిర్ణయించింది.

ఈ సదస్సుకు కేంద్ర రాజకీయ పార్టీల నాయకులను, ట్రేడ్ యూనియన్ నాయకులను లమహత్ అహ్వానించాలని నిర్ణయించారు.

సదస్సును ప్రారంభించడానికి కేంద్ర ఉద్యోగుల సమన్వయ ఉపాధ్యక్షులు శ్రీ యస్. మహబూబ్‌ను ఆహ్వానించాలని నిర్ణయించారు.

సన్నాహక సంఘం

సదస్సు నిర్వహణకు శ్రీ పి. రామమూర్తి కన్వీనరుగా ఒక సన్నాహక సంఘాన్ని ఎన్నుకున్నారు.

సన్నాహక సంఘంలో శ్రీయుతులు బూరాడ సీతారామయ్య, వెల్లంకి సుబ్బారావు, పి. బుల్లబ్బాయి, పి. హెచ్. వి. సుబ్బారావు, కె. యస్. యన్, మూర్తి, ఉప్పలపాటి రామచంద్రరాజు, యస్. వి. సుబ్బారావు, యలమంచిలి వెంకటేశ్వరరావు (హూర్జ), వెల్లపు శ్రీరాములు, వెల్లంకి మోహనరావు, జి. వి. రమణయ్య, పి. రామస్వామి, పి. యస్. వి. శర్మ, యస్. యస్. యస్, కొత్త, సిన్నా కనకయ్య, బి. రామారావు, పి. సింహాచలం, ఎం. పోతరాజు ఉన్నారు.

జాతీయ కనీసవేతనంపై సదస్సును కొన్ని పత్రాలను సమర్పించడానికి ఒకముసాయిదా రచన కమిటీని ఎన్నుకున్నారు. ఆ కమిటీలో శ్రీయుతులు బూరాడ సీతారామయ్య, వెల్లంకి సుబ్బారావు, పి. రామమూర్తి, సి. హెచ్. శివరామశర్మ, యం. పి. సుబ్బయ్య, పి. రామస్వామి, జి. వి. రాజు, మాచెంపాటి భాస్కరరావు, యస్. యస్. యస్. కొత్త ఉన్నారు.

కేరళలో ప్రైవేటు బీడీ ఫ్యాక్టరీలు తిరిగి తెరిపించే సమస్య

మైసూరు మంత్రితో కేరళ కార్మికమంత్రి చర్చలు

బెంగుళూరు, అక్టోబరు 27

కేరళలో మూసివేయబడిన కొన్ని ప్రైవేటు బీడీ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించే విషయంపై చర్చించేందుకు కేరళ కార్మికశాఖ మంత్రి శ్రీయుత్ దెవరాజ్ అర్స్ ప్రైవేటు బీడీ ఫ్యాక్టరీల యజమానులు ప్రతినిధులతో సమావేశం జరుపబోతున్నారు.

ఈ సమావేశం నవంబరు 2 వ తేదీన బెంగుళూరులో హార్డ్‌స్టాండ్ పార్కు హోటలు సమావేశమైనట్లు మంత్రి శ్రీ ఎ. కె. గోపాలన్ తెలియజేశారు.

మైసూరు ప్రాంతంలోనే ఏర్పడ్డ బీడీ ఫ్యాక్టరీ మూతపడటం మూలంగా 12 వేల మందికి పైగా నిరుద్యోగం ఏర్పడింది. శ్రీ మంత్రి కనకబోటు శ్రీ గోపాలన్ గారా కేరళ ప్రభుత్వానికి తెలియజేసే విషయమై యంత్రులతో సంప్రతింపులలో పాల్గొంటున్నారు.

ప్రక్క రాష్ట్రాలలో బీడీ కార్మికుల వేతనాల విషయమై ఆంధ్ర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలతో పోలిస్తే కేరళనుంచి కొన్ని బీడీ ఫ్యాక్టరీలు ప్రక్కరాష్ట్రాలకు వలసపోతున్నాయని కేరళప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ప్రపంచరంగం

మెక్సికో పోటీల్లో అమెరికాకు ప్రథమ స్థానం

మెక్సికోసిటీ, అక్టోబరు 28

నిన్నటిలో ముగిసిన ఒలింపిక్ పోటీలో అమెరికా మొత్తం 106 పతకాలను గెలుచుకుని ప్రథమస్థానం సంపాదించి రికార్డు స్థాపించింది.

రోమ్‌లో 1960 లో సోవియట్ యూనియన్ 103 పతకాలు గెలుపొంది స్థాపించిన రికార్డును అమెరికా అధిగమించింది.

మెక్సికో పోటీల్లో హంగరీ టోకియో ఒలింపిక్‌లో కన్న తన స్థానాన్ని పెంచుకుంది. టోకియో పోటీలో హంగరీ 22 పతకాలను సంపాదించుకుని 7 వ స్థానాన్ని చేరుకుంటే ఇప్పటి పోటీల్లో 32 పతకాలను గెలుచుకుని 4 వ స్థానానికి చేరుకుంది. కీన్యా మెక్సికోలు కూడ తమ స్థానాలను పెంచుకున్నాయి. 1964 టోకియోపోటీల్లో ఈదేశాలు ఒక్కొక్క కాంస్య పతకాలను గెలుచుకుంటే ఇప్పటి పోటీల్లో, 14, 15 స్థానాలను సంపాదించుకున్నాయి. అదలా యుపతి పేర కాస్లవస్కా చెకోస్లోవేకియా అధినంచలను తెలియజేయవలసి వుంటుంది. పురాతన కాస్లవస్కా మొత్తం 4 స్వర్ణ పతకాలను గెలుపొందింది.

ఫ్రాన్సు టోక్యో పోటీలోకన్న 6 స్వర్ణ పతకాలు ఎక్కువగా గెలుచుకున్నప్పటికీ వరుసస్థానాలలో ఎప్పటి మాదిరిగా 6 వ స్థానంలోనే వున్నది. తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ కన్న 4 స్వర్ణ పతకాలను అధికంగా గెలుచుకుంది.

ఇదలీ టోకియో స్థానంనుండి దిగజారిపోయింది. పతకాలను గెలుపొందిన 44 దేశాలలో నూతనంగా ఉగాండ, మంగోలియా, కామెరన్‌లుకూడా చేరాయి.

ముగింపు ఉత్సవం

80,000 మంది ప్రజల బాణాసంచాతో మెక్సికో ఒలింపిక్ పోటీలు ముగిశాయి, మెక్సికో ఒలింపిక్ జ్యోతిని అర్పివేయటంతోనే వందలమంది సంగీత కళాకారులు మెక్సికో సంప్రదాయగీతాలను ఆలపించారు.

పోటీలలో పాల్గొన్న దేశాల క్రీడాకారులు వరుసగా స్థానంనిబట్టి అటస్థలంలో కవాతు జరిపారు. 1896 నుండి జరుగుతున్న ఒలంపిక్ పోటీలలో మెక్సికోలో జరిగినటువంటి ముగింపు కవాతు ఎప్పుడూ జరుగలేదు.

19వ ఒలింపిక్ పోటీలో పాల్గొన్న దేశాలకు లభించిన స్వర్ణ, రజత కాంస్య పతకాల పూర్తి వివరాలను ఈ క్రింద యిస్తున్నాం.

దేశం	పతకాలు స్వర్ణ	రజత	కాంస్య	మొత్తం
అమెరికా	45	27	34	106
సోవియట్ యూనియన్	29	32	30	91
జపాన్	11	7	7	25
హంగరీ	10	10	12	32
తూర్పుజర్మనీ	9	9	7	25
ఫ్రాన్సు	7	3	5	15
చెకోస్లోవేకియా	7	2	4	13
పశ్చిమజర్మనీ	5	10	10	25
ఆస్ట్రేలియా	5	7	5	17
బ్రిటన్	5	5	3	13
పోలెండ్	5	2	11	18
రుమేనియా	4	6	5	15
ఇదలీ	3	4	9	16
కీన్యా	3	4	2	9
మెక్సికో	3	3	3	9
యుగోస్లావియా	3	3	2	8
నెదర్లాండ్	3	3	1	7
బల్గేరియా	2	4	3	9
ఇరాన్	2	1	2	5
స్వీడన్	2	1	1	4
టర్కీ	2	0	0	2
డెన్మార్క్	1	4	3	8
కెనాడా	1	3	1	5
ఫిన్‌లాండ్	1	2	1	4
ఇథోపియా	1	1	0	2
నార్వే	1	1	0	2
న్యూజిలాండ్	1	0	2	3
టూనిషియా	1	0	1	2
పాకిస్తాన్	1	0	0	1
వెనుజులా	1	0	0	1
హంగేరి	0	4	0	4
ఆస్ట్రియా	0	2	2	4
స్విట్జర్లాండ్	0	1	4	5
మంగోలియా	0	1	3	4
బ్రెజిల్	0	1	2	3
బెల్జియం	0	1	1	2
ఉగాండ	0	1	1	2
దక్షిణకొరియా	0	1	1	2
కామెరన్	0	1	0	1
జమైకా	0	1	0	1
అర్జెంటైన	0	0	2	2
గ్రీసు	0	0	1	1
ఘానా	0	0	1	1
తైవాన్	0	0	1	1

దక్షిణ ఆఫ్రికా బహిష్కరణ

అటలోకూడా జాతివివక్షతను పాటిస్తున్నందుకు దక్షిణ ఆఫ్రికాను అంతర్జాతీయ అమెచ్యూరోఅసోసియేషన్ బహిష్కరించింది.

ప్రపంచ బాక్సింగ్ పోటీలను ఏర్పాటు చేసే అంతర్జాతీయ అమెచ్యూర్ అసోసియేషన్ పోటీల్లో దక్షిణ ఆఫ్రికాను ఇకనుంచి పాల్గొనవద్దు. మెజారిటీ ఓట్ల ప్రకారమే బహిష్కరణ నిర్ణయం చేయటం జరిగింది.

ఇథోపియా జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 27

నేడిక్కడ జరిగిన ఢిల్లీ కాప్ మిల్కు ఫుట్‌బాల్ పోటీలో ఇథోపియన్ ఏయిర్‌లైన్స్ జట్టు 1-0 గోలుతో రాజస్థాన్ అర్మడ్ కాన్‌స్టెబులరీజట్టునుఓడించిసెమీ ఫైనల్స్‌కుచేరుకున్నది. మరొక పోటీలో బరోండర్ క్లబ్ 6-0 గోల్సుతో వాస్కోక్లబ్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్సుకు చేరుకున్నది.

ఇథోపియన్ జట్టులోని ఆటగాళ్ళు ఎంతో నైపుణ్యంతో మొదటి సగంలోనే ఒకగోలు చేశారు. ఆట రెండవభాగంలో రెండుజట్లు సమానంగా ఆడినందువలన ఒక్కగోలుకూడా చేయలేకపోయాయి.

ఢిల్లీ విద్యార్థికి స్వర్ణపతకం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అఖిల భారత వ్యాస రచన పోటీలో ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి విద్యుత్ షా బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు.

రెండు, మూడవబహుమతులను బెంగుళూరు యూనివర్సిటి విద్యార్థి యం. కె. అనంతరామన్, అలహాబాద్ యూనివర్సిటీ విద్యార్థిని అభాఅగర్వాల్‌లు గెలుచుకున్నారు.

నాగపూర్ సమీపంలో లారీ నదిలో బోల్తా

5 గురు మృతి

నాగపూర్, అక్టోబరు 27

ఇక్కడకు 7 మైళ్ళ దూరంలోవున్న కాంప్టి రోడ్డులో ఇసుక తీసుకుపోతున్న ఒక లారీ కంట్రోలుతప్పి సమీపంలోవున్న నదిలో పడగా అక్కడికక్కడే ఐదుగురు మరణించారు. మరి 7 గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.



కత్తిరించండి

ప్రవేశ పత్రము

లైఫ్‌బాయ్-మర్ఫీ బంతి ఎక్కడ పోటీ

అదికుటుంబంలో అందరికీ ఉల్లాసకరమైన వినోదం ...ఆనందింపదగిన పోటీ. లైఫ్‌బాయ్-మర్ఫీ 'బంతి ఎక్కడ పోటీ' చిత్రమును బాగా చూడండి, మీకు బంతికని పించదు—బంతి ఎక్కడుంది?

మీరు చేయవలసిందల్లా ఇంతే:

1. బంతి ఎక్కడ వున్నదని మీరు ఊహిస్తారో ఆ స్థానమునందు X ఈ గుర్తు పెట్టండి. ఈ X గుర్తులు ఎవరిని బంతి వుండే సరియైన స్థానమునందుంటాయో వారి నుండి గెలుపుబహుమతి ఎంచబడతారు. 2. ఇప్పుడు, చురుకైన ఆరోగ్యవంతంగా వుండే జనులకు ఎందుకు లైఫ్‌బాయ్ ముఖ్యంగా కావలెనో తెలుపుచూ ఈ చిత్రమునకు అనువైన శీర్షికను వ్రాయండి (పదివరకుమలకు మించకుండా వుండవలెను). 3. ఈ వాక్యమును పూర్తి చేయండి (10 పదములకు మించ కుండా) "నేను ఒక మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా...4. ప్రతీ ప్రవేశపత్రము తోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు సైమూలలను రూపిగా జతపరచవలెను.

ఈ షరతులను శ్రద్ధగా గమనించండి:

1. మీ ఇష్టమొచ్చినన్ని ప్రవేశపత్రములు పంపండి, అయితే, ప్రతి ప్రవేశపత్రమునకూ రెండు లైఫ్‌బాయ్ కాగితపు సైమూలలను రూపిగా జతపరచవలెను. 2. మీ పేరును, పూర్తి చిరునామాను (ఇంగ్లీషులో వ్రాయండి) అచ్చుఅక్షరాలలో అందుకు విడమింపబడిన స్థానమున వ్రాయండి. 3. అన్ని ప్రవేశపత్రములను, 1968 డిసెంబర్ 31 లేదా అంతకుముందు 12 గంటలలోగా చేరునట్లు 'లైఫ్‌బాయ్-మర్ఫీ కాంటెస్ట్' పోస్టు బాక్సు నం. 8555, బొంబాయి-1, ఈ చిరునామాకు పంపవలెను. 4. ప్రవేశపత్రములైనా మత్తులో పోయిన అలసిపోయినా లేక నెరిపోయినా కంపెనీవారు బాధ్యులవలేరు. 5. ప్రవేశపత్రములు, దీనికోసం ఎన్నుకోబడిన వ్యక్తుల చేత తీర్పుగావింపబడును. వారి నిర్ణయం కూడపెనికి మరియు బద్ధమైనది. పరిష్కారమైన స్థానమును గుర్తించి పోటీదారులకు బహుమానములు అందించును. ఎక్కువ మంది వ్యక్తులు సరియైన స్థానమును 'గుర్తించి'యోతరం, లైఫ్‌బాయ్ గుర్తించ వ్రాసిన ఉత్తమ శీర్షిక బట్టి మరియు మర్ఫీ గుర్తించి వ్రాసిన ఉత్తమ వాక్యమును బట్టి గెలుపుబహుమతులు తీర్చబడగలవు. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసిరాదు. 6. ఏ బహుమానమైనా ఒకరి కంటె ఎక్కువ మంది గెలుపుదారులవ్వగలరు, వరదు బహుమానమే విడివే రెండు గెలుపుదారులకు సమానంగా పంచుకొనును. 7. మొదటి, రెండవ, బహుమానములను గెలిచిన వారి పేర్లు ఈ పోటీ ముగింపు తేదీ తరువాత రెండు మాసములలోగా ప్రచురి చిన పత్రికలలో ప్రచురింపబడును. గెలుపుదారులందరికీ పోస్టు ద్వారా తెలుపబడును. 8. పాండ్స్‌వారీజర్ రిమిటెడ్ మరియు మర్ఫీ ఇండియా లిమిటెడ్ వారి ఉద్యోగులు, వారి ఆధ్వర్యములోగల ఏజెన్సీ ఉద్యోగులు మరియు వారి కుటుంబములు దస్తావేజులేవీ సమర్పించకుండా ఈ పోటీలో పాల్గొనవచ్చును. 9. ప్రవేశపత్రములను పంపవలసిన తుది తేదీ కంపెనీ వారి పరైన నిర్ణయానుసారం పొడిగించబడవచ్చును.

రూ. 30,000 మించిన విలువ గల మర్ఫీ ట్రాన్సిస్టర్లను గెలవండి!

రూ 10 మొదటి బహుమానాలు...మర్ఫీ 'మునాఫిర్' రూ 15 రెండవ బహుమానాలు...మర్ఫీ 'మినిమాస్టర్ 3'
రూ 25 మూడవ బహుమానాలు...మర్ఫీ 'మిగ్-2' రూ 100 ప్రోత్సాహక బహుమానాలు...మర్ఫీ 'మన్నా'

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పొలస్కాప్



ఆరోగ్యానికి లైఫ్‌బాయ్

పేరు .....
చిరునామా .....
.....
పూరు..... రాష్ట్రం .....
చిత్రము గురించి లైఫ్‌బాయ్ శీర్షిక.....
పూర్తి చేయవలసిన వాక్యము "నేను మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా .....
.....

త్వరపడండి! నేడే పాల్గొనండి! ముగింపు తేదీ: 1968 డిసెంబర్ 31

కత్తిరించండి

లింటాస్-1, 36-212 Tx

విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ : కొత్తపల్లి రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు : వెట్టులపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.